సంపుటము : VIII
నెం : 1

9 డిసెంబర్, 1996
సోమవారము,
(శక సం. 1918
అగ్రహాయణ - 18)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# అధికార నివేదిక

## విషయ సూచిక

| | | |
|---|---|---|
| | | పేజి నెం. |
| సంతాప ప్రతిపాదనలు | | 1-37 |
| 1 | తమిళనాడు గవర్నర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారి మృతిపట్ల సంతాపము | |
| 2. | శాసనసభ్యులు శ్రీ యర్రా కృష్ణమూర్తి గారి మృతిపట్ల సంతాపము | |
| 3. | రాష్ట్రములో సంభవించిన తుఫాను ఉపద్రవం వల్ల జరిగిన ప్రాణనష్టం, ఆస్తి నష్టం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎదురైన బాధాకర సంఘటనల పట్ల సంతాపము. | |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది. 1997

J.No.67

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి.వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి.శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్.సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి.కాశిరాజు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

తొమ్మిదవ సమావేశము : (మొదటి రోజు)

సోమవారము 9 డిసెంబర్ 1996

సభ ఉదయం 11 గం.లకు సమావేశమయినది

సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు

## సంతాప ప్రతిపాదనలు

1.తమిళనాడు గవర్నరు,ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డిగారి మృతిపట్ల సంతాపము.ఆంధ్ర ప్రదంశ్ మాజీ ముఖ్యమంత్రి డ్నాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారి సంతాపము.

House met at 11.00 A.M. with Mr. Speaker in the chair

**CONDOLENCE MOTION**

re: The demise of Dr.M.Channa Reddy, Governor of Tammilnadu,former Chife Mimister of Andhara Pradesh

"This House places onrecord its deep sense of sorrow at the demise of Dr. M. Channa Reddy, Former Chief Minister of Andhra Pradesh, an able administrator, an astute politician, an intellectual and a rare statesman and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

MR.SPEAKER Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఈ హౌస్‌లోని చాలామందికి కూడా ఆయనతో పరిచయం వుంది. ఒక విధంగా చెప్పాలంటే మన రాష్ట్రం ఒక మహారాజకీయనాయకుడిని పోగొట్టుకుంది.మన రాష్ట్రానికి,దేశానికి ఏనలేని సేవ చేసిన ఒక మహావ్యక్తిని మనం పోగొట్టుకోవడం జరిగింది. వీరు సుమారు ఐదు దశాబ్దాలపాటు రాష్ట్ర రాజకీయాల్లోను, కేంద్ర రాజకీయాల్లోనూ ఎంతో యాక్టివ్‌గా వుంటూ అనేక కార్యాక్రమాలను నిర్వహించడమే కాకుండా,తనదైన బాణీలో రాజకీయాలు నడిపిన వ్యక్తి. వీరు 1919,జనవరి 13వ తేదీన-ఈ రంగారెడ్డి జిల్లాలోని పెద్దమంగళారం గ్రామంలో జన్మించారు. వారు చిన్నప్పటి నుండి రాజకీయాల పట్ల ఎంతో ఆసక్తితో వుండేవారు . ఉస్మానియా యూనువర్సిటీ .ద్వారా యంబిబిఎస్ డిగ్రీలో వీరు డిస్టింక్షన్‌లో పాస్ అయినారు. తదుపరి వారు డాక్టర్‌గా ప్రాక్టీస్ పెట్టారు.

నిజామ్ కాలంలో చెన్నారెడ్డి గారి పైన ఒత్తిడి వచ్చినప్పుడు, వారి ప్రాక్టీస్ వదులుకొని రాజకీయాల్లోకి ప్రవేశించారనే విషయం తెలుయచేసుకుంటున్నాను. భారత

రాజకీయ కాంగ్రెస్ లో విభాగంగా వున్న ఆంధ్ర మహాసభ ద్వారా ఆయన క్రియాశీల రాజకీయాలల్లోకి రావడం జరిగింది. 27 సం॥ల వయస్సులో పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన ఘనత చెన్నారెడ్డిగారికే దక్కిందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఆయన స్వాతంత్ర సమరంలో పాల్గొని జైలుకు వెళ్లారు. ఇంతేకాకుండా నిజాం వ్యతిరేక పోరాటంలో ప్రముఖపాత్రవహించారు. అంతే కాకుండా 31సం॥ ల వయస్సులో చెన్నారెడ్డిగారు ప్రావిజనల్ పార్లమెంట్‌లో సెలెక్ట్ కావడం, పార్లమెంట్ మెంబర్ కావడం. అంతేకాకుండా, పార్టీ విప్‌గా కూడా ఆయన పని చేయడం జరిగింది. ఆనాడు పార్లమెంటులో అతి చిన్న వయసులో మెంబర్ అయ్యారని మీకు తెలుయజేసుకుంటాన్నాను. 1952లో అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారిగా పోటీచేసి వారు గెలవడం జరిగింది. బూర్గు రామకృష్ణారావుగారి క్యాబినేట్‌లో వారు మంత్రిగా పనిచేశారు. అదేమాదిరిగా 1957లో మరలా కాంగ్రేస్ సభ్యునిగా గెలిచారు. నీలం సంజీవరెడ్డిగారు. ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయన క్యాబినెట్‌లో చేరారు. 1964లో,1967లో, కాసు బ్రంహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు మరల అనేక కీలకమైన మంత్రిపదవులను వారు నిర్వహించారని విషయం మీకు తెలియజేసుకుంటున్నాను.సుబ్రమణ్యంగారిని, అదే మాదిరిగా సంజీవరెడ్డిగారి డైరెక్టుగా రాష్ట్రకేబినేట్‌నుండి కేంద్ర కేబినెట్‌కు ఇందిరాగాంధీగారు తీసుకున్న విషయం మనం మరచి పోలేము. ఈ విధంగా ఏన్నో పదవుల్లో ఆయన రాణించారు. అంతే కాకుండా 1974లో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ కు ఆయన గవర్నర్ అయినారు.ఆ తరువాత పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలరు గవర్నర్‌గా పని చేశారు., తమిళనాడు గవర్నరుగా చనిపోయే రోజు దాకా వున్నారనే విషయం తెలియజేసుకుంటున్నాను.అంతే గాకుండా 1978లో పిసిసి ప్రెసిడెంట్ కావడం.ఎన్నికల్లో పోటీ చేసి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఆతరువాత 1989లో మారలా పిసిసి ప్రసిడెంట్, ముఖ్యమంత్రి అయినారు. అంతే కాకుండా నాకు వారితో సన్నిహిత సంబంధాలు వున్నాయి. ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేను మొట్టమొదటిసారిగా ఎంఎల్ఏగా వున్నాను. మేము ఒకే పార్టీలో వున్నాము. 1989లో వారు రెండవసారి ముఖ్యమంత్రి అయినప్పుడు నేను ప్రతిపక్షంలో వున్నాను. ప్రతిపక్షంలో వున్నప్పుడు చాలా సందర్భాల్లో మేము ఆయనను క్రిటిసైజ్ చేసినంతగా ఎవరూ క్రిటిసైజ్ చేసి వుండరు. ఏంత క్రిటిసైడ్ చేసినా ఆయన ఒక స్టేట్స్‌మెన్‌గా, చాలా హుందాగా, ఠీవిగా ఠీవిగా సమాధానాలు పౌరుషంగా,వాడీగా,వేడీగా వుండేవి. కానీ బయటకు పోయిన తరువాత వారు ట్రూ డెమోక్రాటిక్ గా వ్యవహరించేవారని తెలియజేసుకుంటున్నాను. మీరంతా బాగా ఫైట్ చేశారు అని బైటకు వచ్చాక చెప్పేవారు.బయటస్నేహితులుగా ట్రీట్ చేసేవారు. చాలా ఓర్పుగా ఉండేవారు. చక్కటి స్టేట్స్‌మన్ స్పిరిట్‌తో రాజకీయాల్లో వున్న వ్యక్తి చెన్నారెడ్డిగారు అని తెలియచేసుకుంటున్నాను.1990-91 లో ఇదే హౌస్‌లో ఆయనపై నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టారు. వారు ఆనాడు ఈ అసెంబ్లీ ఫ్లోర్ నుండి చారిత్రాత్మకమైన స్పీచ్‌ని ఇవ్వడం జరిగింది.వారు సబ్జెక్ట్ విషయంలో చాలా క్షుణంగా ఉండేవారు.ఏ ఈటింగ్ జరిగినా థరోగా ప్రిపేర్ కావడం. ఏరివ్యూజరిగినా డిటేయిల్డ్ రివ్యూ చేయడం జరిగేది. వారు ఈ రకంగా చాలా మంచిపేరు తెచ్చుకున్నారు. వారు ఏదైనా రెవ్యూ మిటింగ్ పెట్టినప్పుడు అధికారులు చాలా భయపడి రెవ్యూకు వచ్చేవారని తెలియజేసుకుంటునాను. వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, రాజకీయాల్లో ఉన్నపుడు

ఎన్నో పనులు చేశారు. ఇంటింటికి దీపం ఊరు ఊరికి బస్సు అనేది ఆయన ఇచ్చిన స్లోగన్.1978లో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, స్థానిక సంస్థలలో ఓటింగ్ వయస్సు 21వుండగా దాన్ని 18 సం॥లకు తగ్గిస్తూన్నాడిసిషన్‌తీసుకున్నారు. అదే విధంగా వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక లక్షా 30 వేల ఎకరాల భూమిని75 వేలమంది పేదలకు పంచడం జరిగింది. సెట్విన్ స్వయం ఉపాధి పథకం ప్రవేశపెట్టాలనేఉద్దేశంతోవారు కృషి చేశారు నిరుద్యోగయువకులకు ఉద్యోగాలు కల్పించాలనే ధ్యేయంతో సెట్విన్ విదానాన్ని ప్రవేసపెట్టారు అంతే కాకుండా 1990లో ఆయన ముఖ్యమంత్రిగా వుండగా తుఫాను వచ్చినప్పుడు దాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవడమే కాకుండా ప్రపంచ బ్యాంకు నుండి రూ.730 కోట్లఋణం తెప్పించి డ్రైనేజ్ వర్క్స్, కెనాల్ వర్క్స్, రోడ్స్ వర్క్స్ కంప్లీట్ చేశారని మీకు తెలుయజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఫిలిం ఇండస్ట్రీ జూబ్లీ హిల్స్‌లోని ఫిలిం నగర్‌కు రావాలని ఒక డెసిషన్ తీసుకొని, ఫిల్మ్ ఇండస్ట్రీ హైదరాబాదు రావడం కోసం ఎనలేని కృషి చేశారని తెలియచేసుకుంటున్నాను.

ఆయన చాలా నిర్మొహమాటంగా మాట్లాడేవారు. ఆయన 50సం॥కు పైగానే రాజకీయాల్లో ఉన్నారు. ఆయన తాను నమ్మిన సిద్ధాంతల కోసం రాజీలేని పోరాటం చేశారనే విషయం తెలియజేసుకుంటున్నాను. ఆయన ఇందిరాగాంధీ మంత్రి వర్గంలో వుండగా కూడా ఎందులోనూ రాజీ పడలేదు. అదే పార్టీలో ఉంటూ ఏవైనా బేధాలు వచ్చినప్పుడు నిర్మొహమాటంగా ఏదుర్కొన్న వ్యక్తి చెన్నారెడ్డి గారని తెలియజేస్తున్నాను. నాకు బాగా జ్ఞాపకం.ఆయన చనిపోవడానికి ముందురోజు వారి ఇంట్లోవివాహం జరిగింది. నన్ను, తమిళనాడు ముఖ్యమంత్రి గారిని, జమ్ము కాశ్మీర్ గవర్నర్‌ను, మన గవర్నర్ గారిని వారు మధ్యాహ్నభోజనానికి పిలిచారు. ఆరోజు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ గవర్నర్ గారు ఒక మాట అన్నారు. ఎప్పుడూ కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను డిస్టెబిలైడ్ చేయకూడదు అని వారు అనడం జరిగింది. అందువల్ల ఏన్నో నష్టాలు ఉన్నాయిని, జమ్మూ అడ్ కాశ్మీర్‌లో ఎలక్షన్స్ జరగకపోడం వల్ల నష్టాలు వచ్చాయని ఆయన చెప్పారు. ఆవిషయంలో చెన్నారెడ్డిగారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను డిస్టెబిలైజేచేయకూడదు. నన్ను ముఖ్యమంత్రిగా ఉండగా ఎన్నోసార్లు మార్చి డిస్టెబిలైజ్ చేశారు. అని నిర్మొహమాటంగా చెప్పిన వ్యక్తి చెన్నారెడ్డి అని మీకు తెలియజేసుకుంటున్నాను. నాకు ఇప్పటికి బాగా జ్ఞాపకం చనిపోయే ముందు రోజు ఆయన చాలా హుషారుగా ఉండడం జరిగింది. ఆలాంటి వ్యక్తికి ఆరోజు గుండెపోటు రావడం ఆయనను హాస్పిటల్‌లో అడ్మిట్ చేయడం అడ్మిట్ అవుతూనే చనిపోవడం జరిగింది. ఉదయం ఫోను రాగానే నేను అక్కడకు వెళ్ళాను. అడ్మిట్ అవ్వాతే చనిపోవడం జరిగింది.అప్పటికే ఆయన చనిపోవడం జరిగింది. నేను, మన రాష్ట్ర మంత్రివర్గం వెంటనే ఆయునకు హోమేజ్ పే చేయడం జరిగింది. ఆయనపై వుండే గౌరవంతో హాస్పిటల్ నుండి నేరుగా కేబినేట్ మంత్రులతో కూడి ఇంటికి వెళ్లడం జరిగింది. ఆయనకు గవర్నమెంటు ఫ్యూనెరల్స్ క్రింద డిక్లేర్ చేసి ఫ్యూనెరల్స్ జరిపారు. ఈనెల 12 వ తేది నాడు ప్రభుత్వపరంగా ఆయునపై సానుభూతి సభను ఏర్పాటు చేయాలని డెసిషన్ తీకోవడం జరిగింది. ఆరోజునే ప్రభుత్వం ఏమేమి చేయాలో ఆలోచించి, ఆ విధంగా చేస్తామని మీకు తెలియచేసుకొంటున్నాను. ఈ రోజు వారి యొక్క మృతి రాష్ట్ర రాజకీయాలకే కాకుండా, దేశ రాజకీయాలకు కూడ తీరని నష్టంమని తెలియజేసుకొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ

సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేసుకుంటు, మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :-(ఖైరతాబాద్) అధ్యక్షా, శ్రీ మంత్రి చెన్నారెడ్డి ఆకస్మిక మృతి వల్ల రాష్ట్రానికే కాదు దేశానికి కూడా ఎంతో అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను.

చెన్నారెడ్డి గారి 1919సం॥, జనవరి 13వ తేదినాడు పూర్వపు హైదరాబాద్ జిల్లా, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలోని పెద్దమంగళారం అనే గ్రామంలో వారు జన్మించారు. 1936వ సం॥ లో శ్రీమతి సావిత్రిదేవిని వారు వివాహం చేసుకొన్నారు. 1941లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎం.బి.బి.ఎస్. డిగ్రీ పొందడం జరిగింది. 1942లో ఆంధ్ర మహాసభ ప్రధానకార్యదరిశగా వారు ఉన్నారు. 1946లో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా వారు పని చేయడం జరిగింది.

అధ్యక్షా, చెన్నారెడ్డి గారి గురించి తెలియని వారు ఉండరు. వారు స్వాతంత్ర్య పోరాటంలో గాని,ముఖ్యంగా హైదరాబాద్ రాష్ట్రంలో అప్పటి నిజాం ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా జరిపిన పోరాట ంలో గాని వారు చూపిన చొరవ మరచిపోలేని విషయం. వారు అతి చిన్న వయస్సులోనే ప్రొవిజినల్ పార్లమెంట్‌కు సభ్యుడిగా నామినేట్ కాబడి, కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా కూడా నామినేట్ కావడం జరిగింది. మొట్టమొదటిసారిగా 1952లో శాసనసభ ఎన్నికల్లో శాసనభ్యుడిగా ఎన్నిక కాబడి 1956 వరకు శాసనసభ్యుడి గానే కాకుండా మంత్రిగా కూడా పనిచేశారు. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో ప్లానింగ్ శాఖ, అగ్రికల్చర్ వంటి ఇతర శాఖల మంత్రిగా కూడా వారు పని చేశారు.1962నుండి- 1967 వరకు- నేను అనుకొంటా అప్పుడు నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చెన్నారెడ్డిగారు పంచాయితీరాజ్, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసి రాష్ట్రానికి సేవ చేయడమే కాకుండా, పేద ప్రజలు ఆయన దగ్గరకు ఎవరు పోయినా, వారి కష్టసుఖాలు విని, వారికి తగిన న్యాయం జరిగేటట్లు అధికారుల్ని పిలిచి చెప్పే వారు. 1967వ సం॥లో వారు శాసనసభ్యుడిగా ఉన్నప్పటికి. కేంద్రంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ క్యాబినెట్‌లో ఉక్కు శాఖ మంత్రిగా పనిచేయడం జరిగింది. 1969వ సం॥లో ప్రత్యేక తెలగాణా ఉద్యమానికి వారు నాయకత్వం వహించి, తెలంగాణా ప్రజాసమితి అనే పార్టీని ఏర్పరిచి, 1971లో జరిగిన పార్లమెంట్ ఎనికలల్లో ఆపార్టీ తరపున 14స్థానాలకు పోటీ చేసి. 10స్థానాల్ని గెలిపించుకోవడం జరిగింది. వీటిని మనం మరచి పోలేని విషయాలని మీకు తెలియచేసుకొంటున్నాను.

నేను మనవి చేసేదేమిటంటే, వారు అధికారంలో లేకున్నప్పటికీ, ప్రజల సమస్యల గురించి శ్రద్ధ వహించేవారు. తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని, దానిని తొలగించేందుకు గాను తెలంగాణా ప్రజా సమితి ని ఏర్పాటు చేసి తెలంగాణా ప్రాంతానికినికి అన్యాయం జరగకుండా చేశారు. దాని తరువాత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ సలహా మేరకు 1972వ సం॥లోఆపార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి, సెంట్రల్ గవర్నమెంట్‌తో చర్చలు జరిపి, తెలంగాణా ప్రజలకు అన్యాయం జరగకుండా వుండేందుకు గాను సిక్స్ పాయింట్

ఫార్ములా కొరకు ఒప్పించి, 1972లో జరగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఈ సిక్స్ పాయింట్ ఫార్ములాను ఒక అంశంగా చేర్చి,కాంగ్రెస్‌పార్టీని గెలిపించడం జరగింది.1978లో ఇందిరాగాంధీకాంగ్రెస్-ఐ పార్టీనిఏర్పాటు చేసినపుడు. చెన్నారెడ్డిగారు ఇక్కడ పి.సి.సి.-ఐ అధ్యక్షులు గానియమింపబడ్డారు. అప్పుడు జరిగిన ఎన్నికల్లో నేను గాని, వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గాని ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు కాని ఎం.ఎల్.ఏ.లుగానిఎన్నికకావడం జరిగింది. అప్పుడు 294 స్థానాలకు కాంగ్రెస్ -ఐ పార్టీ పోటీ చేస్తే,175 సీట్లు గెలవడం జరిగింది. గెలిచిన తరువతా వారు ముఖ్యమంత్రి కావడం జరిగింది. అయితే ఆతరువాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, పంజాబు రాష్ట్ర గవర్నర్‌గా వెళ్లడం జరిగింది. అంతేకాకుండా, 1980లో వారు పంజాబు రాష్ట్రగవర్నర్ పదవికి రాజీనామ చేయగా. తిరిగి 1989లో ఆంధ్ర రరాష్ట్ర పి.సి.సి. అధ్యక్షులుగా నామినేట్ కాబడి, మరల శాసనసభ ఎన్నికల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 294 స్థానాలకు పోటీ చేసి,180 స్థానాల్ని గెలిపించుకోవడం జరిగింది. వారు మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం జరిగింది.వారు రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా,జాబ్,ఉత్తరప్రదేశ్,రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసి ఎనలేని సేవ చేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

నేను 1978నుండి శాసనసభ్యుడిగా ఉన్నాను. అసెంబ్లీలో ఏదైనా ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రశ్న వచ్చినపుడు దానికి చాలా సమర్థవంతంగా జవాబు చెప్పేవారు. 1980లో గానీ, 1990లో గాని నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టినపుడు వారు ఇచ్చిన ఉపన్యాసాలు చదివినట్లుయితే, వారిని ఎప్పటికీ మరిచి పోలేం. వారప్రాణాలుపోయేవరకు అనేక పదవుల్లో ఉండి ప్రజలకు సేవ చేసిన వ్యక్తి.వారి మరణం మన రాష్ట్రానికితీరని లోటు. మనరాష్ట్రానికే కాకుండా, దేశానికికూడా తీరని లోటు అని మీ ద్వారా మనవి చేసుకుంటూ, చెన్నారెడ్డిగారి మరణం పట్ల సానుభూతి తెలియచేస్తూ, వారి కుటుంబానికి మా పార్టీ తరపున సానుభూతి తెలియచేస్తు,భగవంతుడి వారి ఆత్మకి శాంతి చేకూర్చాలని కోరకూంటూ , ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్చ్ విఠల్ రెడ్డి:- (నర్సాపూర్) మర్రి చెన్నారెడ్డిగారు మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. అప్పటిఆంధ్రమహాసభకు కార్యదర్శిగా ఉన్నారు. నిజా నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. ఇక్కడు స్టేట్ కాంగ్రెస్‌ను, స్థాపించిన తరువాత రజాకురుల దౌర్జన్యనికి వ్యతిరేకంగా ఉద్యమం నడపూతూ,ఇక్కడ నుండి తప్పించుకొని, మద్రాస్ స్టేట్ కాంగ్రెస్ మొదలుపెట్టడం జరిగింది. తెలంగాణాలో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణాలో వీరోచితంమైన పోరాటాన్ని కమ్యూనిస్టు పార్టీలు చేస్తూ ఉండగా, చెన్నారెడ్డిగారు వారి పోరాటాలకు చేయూతనిస్తూ,ఆ కార్యక్రమాల్ని నిర్వహించం జరిగింది.

అదే విధంగా వారు రెండు సార్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నేను శాసనసభలో వున్నాను. వారి ఉపన్యాసాలకు ఆకర్షితుడయ్యేవాడిని. ఆయన మంచి పరిపాలనా దక్షు డు. ఎన్నో రంగాలలో అనుభవజ్ఞుడు. వారి టైములో 'ఫుడ్ ఫర్ వర్క్' ఉద్యమం మన రాష్ట్రంలో జరిగింది. ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రహదారులు, పాఠశాలు నూతనంగా

ఏర్పాటు చేశారు. వీరి వల్ల రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగింది. కేంద్రంలో కూడా ఉన్నతమైన స్థాయిలో పదవులను చేపట్టారు. వారు ముఖ్యమంత్రిగా వున్నపుడు మధ్యలో విరమణ చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించడానికి వీలులేదు. ఇక ఎక్కువ చెప్పకుండా వారి యొక్క మరణానికి కమ్యూనిస్టు పార్టీ తీవ్రమైన సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తు, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మా నాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ పి.రామయ్య (నిడుమోలు):-అధ్యక్షా, కామ్రేడ్ డాక్టర్ చెన్నారెడ్డి గారి మరణానికి సానుభూతిని ప్రకటిస్తూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారి ఆకస్మిక మరణం చాలా బాధాకరమైన విషయం. యౌవన దశ నుంచి చనిపోయేవరకు రాజకీయాలలో వారు చురుకైన పాత్ర వహించారు. క్లిష్టమైన పరిస్థితులలో కూడా తట్టుకుని నిలబడ్డారు. ముఖ్యమంత్రిగా, గవర్నరుగా సమర్థవంతమమైన పాత్ర నిర్వహించారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 1979లో వారిని రెండు మూడు సార్లు కలవడం జరిగింది. నేను వారిలో గమనించిన విషయాలలో ఒకటి-వారు అన్ని విషయాలలోనూ సమగ్రమైన పరిజ్ఞానం కలిగివుండేవారు. విషయాన్ని పూర్తిగా కూడా చదివేవారు కారు. టాపిక్ చెప్పగానే దాని పూర్వాపరాలు సైతం చెప్పగలిగేవారు. మంచి పరిపాలనాదక్షుడిగా వారు పేరుప్రఖ్యాతులు గడించారు. 1990లో తుఫాను వచ్చినపుడు కోస్తాప్రాంతంలో డ్రెయిన్లు, కాలువలు దెబ్బతిన్నాయి. తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా వుండేలా కార్యక్రమాలు చేపట్టాలనే దృష్టితో వారు అనారోగ్యంగా వున్నపుడు కూడా వరల్డు బ్యాంకు వారితో సంప్రదించి, ఋణాన్ని సమీకరించి, యంత్రసామాగ్రితో మరమ్మతులు చేపట్టారు. ఆ కార్యక్రమాలి తర్వాత కూడా కొనసాగాయి. వారిలో నేను గమనించిన మరో విషయం భవిషత్తులో యువకులకు ఎంతో ఉపకరించేది. అదేమిటంటే క్లిష్టమైన పరిస్థితులలో కూడా నిబ్బరంగా వుంటూ, సంయమనం పాటించేవారు చెన్నారెడ్డిగారు. అది వారికి భూషణంగా నిలిచింది. ఇది యువకులు అలవరచుకోవాల్సిన విషయం. అటువంటి నాయకుడిని కోల్పోయాము. వారి మరణం దేశానికి, రాష్ట్రానికి తీరని నష్టం. వారి మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, మర్రి చెన్నారెడ్డి గారు కేవలం ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా యావద్భారతదేశంలోనే రాజకీయాలలో రాణించిన వ్యక్తిగా మనకందరకూ తెలుసు. రాజకీయాలలో ఒడిదుడుకులు, విమర్శలూ రావడం సహజం. వాటినన్నింటిని లక్ష్యపెట్టకుండా, తనదైన శైలిలో రాజకీయ జీవితాన్ని ముందుకు నడిపిన వ్యక్తి డాక్టర్ చెన్నారెడ్డి. వారు అనారోగ్యంగా వున్నపుడు వారి పెద్ద కుమారుడు వారికి కిడ్నీ దానం చేశారు. అయినప్పటికి సుదీర్ఘంగా వారు అనారోగ్యంతో పోరాడి చివరి క్షణం వరకూ ' నేను ఈ పని చేయలేకపోయానే' అనే ప్రశ్నకు తావు లేకుండా, గుండె బలంతో ముందుకు నడచిన వ్యక్తి ఆయన. మంచి పరిపాలనా దక్షుడిగా పేరు వున్నప్పటికి, వివాదాస్పద వ్యక్తిగా కూడా వున్నారాయన. ఎంత వివాదాస్పద వ్యక్తిగా వున్నప్పటికి, విమర్శలు వచ్చినప్పటికి, ముఖ్యమంత్రిగా ఎన్నికలలో గెలవడంలో గాని,గవర్నరుగా పదవులను అలంకరించడంలో గాని యివేమీ వారికి అడ్డు రాలేదు. నేను

విద్యార్థిగా వున్నపుడు వినేవాడిని-చెన్నారెడ్డి గారిని బయట, వి.బి.రాజు గారిని క్యాబినెట్‌లోనూ ఉంచకూడదని అనేవారు. ఎంతటి వివాదాస్పద వ్యక్తి అయినప్పటికీ, తమ పార్టీలోనే విమర్శలు వచ్చినప్పటికి ముందుకు దూసుకుపోయిన పరిపాలనాదక్షుడు చెన్నారెడ్డి గారు. ఐ.ఎ.ఎస్.వంటి అధికారుల ముందు రాజకీయనాయకులు చులకన కాకుండా జాగ్రత్తపడేవారాయన. అధికారులు ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తే సహించేవాడు కాదాయన.వారు ముఖ్యమంత్రిగా వున్నపుడు నేను శాసనసభలో వున్నాను. అవిశ్వాస తీర్మానానికి వారు చేసిన ప్రసంగం ఇంగ్లీషు మాటలతో మిళితమై మరువలేనిదిగా వుండిపోయింది. మొట్టమొదటిసారిగా వారి ప్రసంగాన్ని శాసనసభలో వినే అవకాశం నాకు కలిగింది. వారి మీద అవనీతి అరోపణలు వచ్చినపుడు వారసలు వింటున్నారా లేదా అని రెండోసారి చెప్పడం జరిగేదే. విని కూడా విననట్లే వుండి, మామూలుగా సంతకాలు చేస్తూ పోయేవారు. ఇప్పుడున్న రాజకీయనాయకులు దీనిని పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రతిపక్షనాయకులు ఎన్ని విమర్శలు చేసినా, ఎందుకు విమర్శించారని ఏ ఒక్క సందర్భంలోనూ వారు చెప్పలేదు. ప్రస్తుత నాయకులు దీనిని పరిగణనలోకి తీసుకోవాలి. రెండు సంఘటనలు జ్ఞాపకం వస్తున్నాయి. చాలా బలంగా వుండాలని వంద మంది శాసనసభ్యులు ఒకే లెటర్‌హెడ్ మీద సంతకాలు చేసి వారి వద్దకు తీసుకువెడితే ఆయన ఆ రిప్రజెంటేషన్‌ను చించేశారు. ఎమ్మెల్యేలు యిష్టం వచ్చినట్లు సంతకాలు చేయరాదని, ప్రత్యేకంగా వారి వారి లెటర్‌హెడ్సు మీద సంతకాలు చేయడం గౌరవప్రదంగా వుంటుందని చెప్పడం జరిగింది.

ఉ॥ 11-30 ఇప్పుడూ అదేవిధంగా సంతకం పెట్టాల్సిన అవసరం వస్తే, చెన్నారెడ్డిగారిని జ్ఞాపకం పెట్టుకోవాలి అదేవిధంగా ఆయన మంచి పరిపాలనాదక్షుడు. చెన్నారెడ్డిగారు రాజస్థాన్ గవర్నరుగా నియామకం అయినప్పుడు అక్కడ భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం వుంది. అప్పుడు ఒక ఉన్నతాధికారి చెన్నారెడ్డిగారికి టెలిఫోన్ చేసి మీరు రాజస్థాన్ ఎప్పుడు వస్తున్నారు అని అడిగితే, బహుశా ఆ అధికారి తన జీవితంలో ఆ విధమైన మందలింపుకు ఎప్పుడు గురి కాలేదనుకుంటాను. మరల రాజస్థాన్ నుండి ఆయనకు అటువంటి టెలిఫోన్ ఎప్పుడూ రాలేదు. ఆ తరువాత రాజస్థాన్ నుండి అనేక మంది ప్రముఖులు వచ్చినప్పుడు చెన్నారెడ్డిగారు విందు ఇచ్చిన సందర్భంగా ఆయనను రాష్ట్రానికి గవర్నరుగా రమ్మని సగౌరవంగా కోరడం జరిగింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఒకసారి ఎన్నిక అయిన తరువాత ఏ విధంగా గౌరవం కాపాడుకోవాలి, సమర్థవంతమయిన పరిపాలన ఏవిధంగా కొనసాగించాలి? అధికారులతో, ప్రజలతో ఏ విధంగా సంబంధాలు, గౌరవప్రదంగా కొనసాగించాలనేది చెన్నారెడ్డిగారు చాలా చక్కగా చెప్పడం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి సంబంధించి తెలంగాణా ప్రజలను చైతన్యవంతులను చేసినవారిలో వారు ఒకరు అని చెప్పక తప్పదు. చెన్నారెడ్డిగారి మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమర్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా భారతీయ జనతా పార్టీ తరఫున సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب چیف منسٹر صاحب نے تعزیتی

قرارداد ڈاکٹر ایم چنا ریڈی صاحب کے انتقال پر اسمبلی میں پیش کئے ہیں میں اور ہماری پارٹی اسکی تائید کرتی ہے۔ ڈاکٹر ایم چنا ریڈی صاحب ایک اچھے شخص تھے۔ انھوں نے ایک نیا ضلع رنگا ریڈی بنائے تھے۔ وہ اسی ضلع میں پیدا ہوئے تھے۔ وہ عثمانیہ یونیورسٹی سے ڈاکٹر کی ڈگری حاصل کئے تھے۔ وہ سب سے پہلے نظام ٹرسٹ سے تعلیمی امداد حاصل کرتے ہوئے ڈاکٹر کی ڈگری حاصل کئے تھے۔ وہ ۱۹۵۲ء میں سیاست میں داخل ہوئے تھے۔ وہ مسلسل چاہے سنٹرل میں ہو یا اسٹیٹ میں ہو ہمیشہ پاور میں رہے ہیں۔ ڈاکٹر ایم چنا ریڈی صاحب ۱۹۷۸ء میں پہلی مرتبہ آندھرا پردیش کے چیف منسٹر بنے۔ اسکے بعد پھر چیف منسٹر سے ہٹا دیئے گئے۔ وہ اڑیسہ، اتر پردیش اور راجستھان کے گورنر بنائے گئے۔ اسکے بعد ۱۹۸۹ء میں کانگریس پارٹی کو انکی ضرورت محسوس ہوئی۔ اسوقت کانگریس کے حالات بہت ہی خراب تھے۔ وہ کانگریس پارٹی کو ۱۹۸۹ء میں پھر سے اقتدار پر لائے۔ اسوقت تلگو دیشم پارٹی کو شکست ہوئی تھی۔ ڈاکٹر چنا ریڈی صاحب کو دوبارہ ۱۹۸۹ء میں چیف منسٹر بنایا گیا۔ ان کی طبیعت میں ہی ایسی بات تھی کہ وہ کسی کی خوش آمد نہیں کرتے تھے۔ ان میں باسزم تھا۔ میں ۱۹۷۸ء سے بالکل نزدیک سے انھیں دیکھا ہوں۔ اسی بنیاد پر ڈاکٹر چنا ریڈی صاحب کو راجیو گاندھی نے انھیں چیف منسٹری سے ہٹا دیئے تھے۔ وہ تھوڑے ہی دن خاموش رہے۔ ڈاکٹر چنا ریڈی صاحب کو پاور سے دور نہیں رکھ سکتے تھے۔ انھیں ٹاملناڈو کا گورنر بنایا گیا۔ ان کے گورنری کا زمانہ دیکھیں تو معلوم ہوگا کہ وہ ھندوستان میں ایک نظیر رکھتے تھے۔ وہ گورنری کے ذریعہ اسٹیٹ کی نمائندگی کرتے تھے۔ جب ڈاکٹر ایم چنا ریڈی صاحب کو راجستھان کا گورنر بنایا گیا اسوقت وہاں پر بی جے پی کی حکومت تھی۔ ان سے حکومت پریشان تھی۔ انھوں نے وہاں پر عوامی دربار شروع کیا تھا۔ انمیں ۵۰ تا ۶۰ ہزار درخواستیں وصول ہو رہی تھیں۔ ان درخواستوں کو چیف منسٹر اور منسٹرس کو بھیج دیتے تھے۔ جب ڈاکٹر ایم چنا ریڈی صاحب کو ٹاملناڈو کا گورنر بنایا گیا وہاں پر جئے للیتا کی حکومت تھی انھوں نے جئے للیتا کو پریشان کرکے رکھدیئے تھے۔ وہاں پر بھی عوامی دربار شروع کئے تھے۔ روزآنہ ہزارہا درخواستیں حکومت کی بدعنوانیوں کے تعلق سے وصول ہو رہی تھیں۔ انھوں نے اپنے بیان میں کہا تھا کہ یہ کام گورنر بھی کر سکتے ہیں۔ سارے ہندوستان میں یہ ایک ریکارڈ تھا۔ ڈاکٹر ایم چنا ریڈی صاحب ایک ایکٹیو شخص تھے۔ اتفاق سے ڈاکٹر چنا ریڈی اپنے خاندان کی شادی میں شرکت

کے لئے آئے ہوئے تھے۔ ان کا انتقال ہوگیا۔ وہ ۱۹۷۸ء سے مرنے تک آندھرا پردیش کیلئے بہت زیادہ
کارنامہ کئے تھے۔ وہ تلنگانہ پرجا سمیتی بنائے تھے کیونکہ تلنگانہ کے ساتھ بہت ہی ناانصافیاں ہورہی
تھیں۔ تلنگانہ کیلئے ایک علحدہ ریاست بنانے کیلئے ایک شدت سے تحریک چلائے تھے۔ یہ ہندوستان
کی ایک تاریخ ہے۔ تلنگانہ پرجا سمیتی کے نام پر الیکشن لڑکر ۱۱ ایم پی منتخب ہوئے تھے۔ ڈاکٹر
ایم چنا ریڈی صاحب ایک بہت ہی اچھے آدمی تھے۔ آندھرا پردیش بالخصوص تلنگانہ والے ایک اچھے
سیاسی شخصیت سے محروم ہوگئے۔ ان کے افراد خاندان کے غم میں ہماری پارٹی برابر کی شریک ہے۔

Sri Asadudddin Owaisi (Charminar):- Mr. Speaker, Sir, Dr. Marri Channa Reddy was bron at Sripuram Village of Vikarabad Taluk on Januaty 13, 1919. As has been said by my predecessaors and various leaders of the House, he is a politician with vision - he is a politician with high insight and he had a plan for development of the State or whatever portfolio he was holding. Sir, Dr. M. Channa Reddy was first nominated as Member of the Provincial Parliament in 1950 - then he was elected to Hyderabad Legislative Assembly in 1952. He become Minister for Food and Agriculture and throughout lthe year he held various cabinet posts. He was Governor for four different States and he was a man of conviction; and his defineness in upholding his conviction can be seen when he defied the appointment orders which he was given by the then chief Minister of Madras (Chennai).

Sir, in 1989 he rode the Congress back to power in the State and he was very much responsible for getting Rs.950 crores from the World Bank for the cyclone reconstruction programme which was very much successful in the coastal district in the crop yielding; and the crop yielding then just achieved new heights. He headed the Telangana Praja Samithi and his party won 11 parliamentary seats out of the 14 seats in Telangana region. He was one of the Chief Ministers of Andhra Pradesh who wanted, who believed that Telangana was a backward area. Throughout the years, various Governments did not concentrate on the deveopment of Telangana. He was very much responsible in framing the Six Point Formula.

Sir, on behalf of my party, I extend deep sense of sympathy and sorrow to the members of the bereaved family. The State and the nation has lost a great political leader.

ఉ॥ 11-40 శ్రీమతి ఎన్ లక్ష్మి పార్వతి (పాతపట్నం):- గౌరవ శాసన సభ అధ్యక్షులకు నమస్కారం.

''జాతస్యహి ధృవో మృత్యు: ధృవం జన్మ మృతస్య:'' అని, పుట్టిన ప్రతి మనిషి మరణిస్తాడు. అయితే చనిపోయినా బ్రతికి ఉండేవారు కొంతమంది ఉంటారు, అటువంటి వారు డా.మర్రి చెన్నారెడ్డిగారు. వారిని చాలా ప్రముఖమైన వ్యక్తిగా పరిగణించాలి. అదే విధంగా కొంతమందికి పదవులు అలంకారాలు కాని చెన్నారెడ్డిగారి లాంటి వ్యక్తులు పదవులకే అలంకారం. అటువంటి వ్యక్తులు లేకపోవడం ఆంధ్రరాష్ట్రం చేసుకున్న దురదృష్టం. చెన్నారెడ్డిగారు నిర్వహించిన కార్యక్రమాలు, సాగించిన పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు ఈనాడు ఉన్న రాజకీయనాయకులకు, వారిని స్ఫూర్తివంతంగా ఆచరణాత్మకంగా, ఆదర్శవంతంగా నడిపించడానికి అనువైన సిద్ధాంతాలు, ఎన్నో సూత్రాలు ఆయన రాజకీయ గ్రంథాలలో ఎన్నో ఉన్నాయని నేను భావిస్తున్నాను.

1969లో తెలంగాణా ప్రజాసమితి పేరుతో వెనుకబడ్డ తెలంగాణా ప్రజలకు న్యాయం చేయాలని ఆయన సాగించిన పోరాటం ఇప్పటికి తెలంగాణా ప్రాంత ప్రజలు గుండెలలో ఆయనను దేవుడిగా చిత్రీకరించి నిలిపింది. ఆయన ప్రపంచ బ్యాంకు ద్వారా సాధించిన సహాయం ఉభయ గోదావరి జిల్లాల ప్రజల గుండెలలో ఒక మరపురాని స్మృతిగా ఉండిపోయింది అంటే అది అతిశయోక్తి కాదు.

ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తుపల్లాలను అధిగమించి, రాజకీయ ప్రవాహంలో ఎన్నో బాధలు పడుతూ మడమ త్రిప్పని వ్యక్తిగా సాగి చివరి వరకు పదవిలో కొనసాగిన నిజమైన రాజకీయవేత్తగా డా.మర్రి చెన్నారెడ్డి గారిని అభినందించక తప్పదు. అందరికి తెలిసిన వ్యక్తి, మహా రాజకీయ వేత్తగా, ఎన్నో పదవులు నిర్వహించిన మహా మూర్తిగా అందరికి తెలుసు. ఆయనలో ఉండే మరొక రూపం - గొప్ప అధ్యాత్మిక వ్యక్తిగా చెన్నారెడ్డిగారిలో నెలకొని ఉన్న పడి లేచే కడలి తరంగంలా ఆయన రాజకీయ జీవితం మందగించిన మహా సముద్రంలా సాగి, అడుగడుగున ఆయన ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికి, వందేమాతరం రామచంద్రరావుగారితో పోటీచేసి ఓడిపోయినప్పటికి కూడా పట్టు విడవకుండా మళ్లీ సాధించి ముఖ్యమంత్రిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్న చెన్నారెడ్డిగారికి ఇంత స్ఫూర్తి ఎలా వచ్చిందని ఆలోచిస్తే, ఆయన నిత్యమూ చదివే భగవద్గీత, ఆయన ఆచరించే అధ్యాత్మిక జీవన విధానము ఆయనకు ఒక మానసిక స్థాయిని కల్పించి ఒడిదుడుకులను తట్టుకుని ముందుకు నడిచే ప్రజ్ఞను కలుగజేశాయని, అందుకు ఆయన సాధించిన అధ్యాత్మిక జీవితమే ప్రధాన కారణమని ఆయన చెప్పిన విషయంగా నేను చదివాను.

డా. మర్రి చెన్నారెడ్డి గారిని నా జీవితంలో ఒకే ఒక్కసారి చూడడం జరిగింది. ఆయన పదవి పోయినపుడు మానసిక ప్రశాంతత కోసం బెంగుళూరులోని ఒక అధ్యాత్మిక ప్రదేశాన్ని ఆయన సందర్శించడం జరిగింది. నేను అప్పుడే ఆయనను చూడడం జరిగింది. ఆయనతో నాకు పరిచయం లభించలేదు. రాజకీయ జీవితంలో ఉన్న ప్రతి వ్యక్తి ఆచరించదగిన ఎన్నో సూత్రాలు చెన్నారెడ్డిగారి జీవితంలో ఉన్నాయి. అటువంటి

చెన్నారెడ్డిగారు లేకపోవడం కాంగ్రెసు పార్టీకే కాదు, రాజకీయానికే ఇది తీరని నష్టంగా భావిస్తూ మా ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ తరపున వారి కుటుంబానికి నా ప్రత్యేకమైన సానుభూతిని అందజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

Sri P.Ashok:- Gajapathi Raju:- Mr.Speaker, Sir, the demise of Dr. Channa Reddy is a colossal loss to the Indian politics and has a tremendous impact in out State. Lot of us in the front benches today started our legislative careers in 1978 when Dr.Channa Reddy first became the Chief Minister of this State. I had the good fortune of being in the opposition on both those occasions. The first motion of no confidence I have seen, the discussion on which was so lively in the House, was on the rule of Dr.Channa Reddy. I had the opportunity of moving the second motion of no confidence in this House.

I remember Dr.Channa Reddy from my childhood because, my late father and he worked together. He was not only a Minister in the Government of Andhra Pradesh but also a Union Minister. He also held the office of Governor in quite a few States in our country. He was a parliamentarian par excellence. His replies to the debates are proof of it. He had a concern for the back-ward areas. That concern probably led him to lead the Telangana praja Samithi at that point of time. It was that concern that made him carve the Ranga Reddy and Vizianagaram Districts in our State. He was of the firm opinion that the backward areas should come up and join the rest of the State. Any complex problem also was not difficult for him to understant. Within moments he would have a full grasp of the situation, receive our representations and explain it with such brevity that we ourselves at times were astonished. I join the House with regard to the sentiments expressed and I support the resolution whole heartedly that has been moved by the Leader of the House.

శ్రీ ఆర్.చంద్రశేఖర రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, డా.మర్రి చెన్నారెడ్డిగారి మృతికి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తూన్నాను. డా.మర్రి చెన్నారెడ్డిగారు మంచి పరిపాలనా దక్షుడు. నేను కాలేజీలో చదువుకునే రోజులలో ఆయన గురించి ప్రజల నాడి తెలిసిన డాక్టర్‌సాబ్ అని పత్రికలలో వ్రాయగా నేను చదివాను. జనాన్ని, జనం సెంటిమెంట్స్‌ను గౌరవించి వారి కోసం కార్యక్రమాలు తీసుకోవడంలో, ప్రత్యేకించి ముఖ్యమంత్రిగానే కాకుండా, ఏ స్థాయిలోనైనా ప్రజలగురించి ఆలోచించిన వ్యక్తిగా డా.చెన్నారెడ్డి గారిని గురించి చెప్పుకోవచ్చు. సాధారణంగా ఫలానా వారి ప్రభావం నా మీద ఉందని చెప్పుకుంటారు కాని చెన్నారెడ్డిగారి ప్రభావం చాలా మంది మీద ఉంది. ఆయన మీద ఎవరి ప్రభావం వుందో తెలియదు కాని చెన్నారెడ్డి గారి ప్రభావం

ఈనాడు రాష్ట్రంలో ఉన్న యువ రాజకీయవేత్తల మీద, వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన వారి మీద ఉంది. వెనుకబడిన ప్రాంతాల వారి అభివృద్ధి కోసం 'రిమోట్ ఏరియా డవలప్‌మెంటు ప్రోగ్రామ్' ఆ రోజులలో వారు స్టార్ట్ చేసిన ప్రోగ్రామ్‌ను ఈనాడు ఇంకా పెద్ద ఎత్తున దానికి నిధులు ఇచ్చి ఆ కార్యక్రమ స్ఫూర్తిని కొనసాగించవలసిన అవసరం ఉందని చెప్పి చంద్రబాబు నాయుడుగారు చేసిన ప్రయత్నం - వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం ఆయన పడుతున్న శ్రమ , ఆ కార్యక్రమాల కొనసాగింపుగా భావించవలసిన అవసరం వుంది.

తెలంగాణా గురించి మాట్లాడినప్పుడు కొంత బాధగా కూడా ఉంటుంది, నేను కాలేజీ డేస్‌లో ఉన్నప్పుడు తెలంగాణా ప్రజా సమితి ప్రారంభించబడినప్పుడు - లప్పట్లో దాని పర్యవసానాలు, కాన్‌సెప్ట్‌లు తెలియవు కాని ఒక మూవ్‌మెంట్ వచ్చింది. అది ఎందుకు ఆగిపోయిందో మరొకసారి లోతుగా పోవలసిన అవసరం లేకపోయినా, సెంట్‌మెంట్స్ విషయంలో ప్రజల ఆలోచనా విధానాన్ని గమనించి డా.చెన్నారెడ్డిగారు ఉద్యమాన్ని తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఏది ఏమైనా ఆయన గొప్ప పరిపాలనా దక్షుడు, కార్యశూరుడు. దేశంలో ఎన్నో స్థాయిలలో వివిధ పదవులను అలంకరించి వాటికి వన్నె తెచ్చిన వ్యక్తి అని ఆయనని నేను శ్లాఘిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.బాపిరాజు(అత్తిలి):-అధ్యక్షా, ఈనాడు మర్రి చెన్నారెడ్డిగారు మన మధ్య లేరు. ఆ మహానుభావుడు రాజకీయ నాయకులందరికి, రాజకీయంగా ఈనాడు సమాజంలో సేవ చేయాలనుకునే ప్రతి వారికి కూడా ఆయన ఆదర్శప్రాయులు. ఆయన ఫైనాన్స్ మినిస్టరుగా ఉన్నపుడు,నా అదృష్టవశాత్తు నేను స్కూలులో చదువుకునే రోజులలో, స్పోర్ట్స్‌లోను, అథ్లెటిక్స్‌లోనూ, ఎలొక్యూషన్‌లోను, స్విమ్మింగ్‌లోనూ, ఇంకా ఇతర సబ్జక్టులలోనూ ఆయన దగ్గరనుంచి 28 ప్రైజులు ఒకే రోజున 1964లో ఆయన చీఫ్ గెస్టుగా వచ్చినపుడు - తీసుకునే భాగ్యం నాకు కలిగింది. ఆనాడు నేను తొలిసారిగా ఆయనను చూడడం జరిగింది.తరువాత 1978లో నేను శాసన సభ్యుని అయిన తరువాత వారి ప్రేమను సంపాదించుకోవడం జరిగింది.

ఆయన గురించి ఎంతో మంది మాట్లాడిన దానిని నేను రిపీట్ చేయదలచుకోలేదు, సమయం కూడా తక్కువ వుంటుంది కాబట్టి కొన్ని విషయాలను మాత్రం చెబుతాను. 'నో కాన్ఫిడెన్స్ మోషన్' ఆయన మీద 2 సార్లు పెట్టినపుడు నేను శాసన సభలోనే ఉన్నాను. ఆయన తీరు చూస్తే అసలు దానిని ఎలా వర్ణించాలో కూడా నాకు అర్థం కాదు.ఎంతో నిర్మలంగా తన సీట్లల్లో కూర్చుని వినేవారు. మొదటిసారి నో కాన్ఫిడెన్స్ మోషన్ పాత అసెంబ్లీ బిల్డింగులో రెండవసారి ఈ హాలులో వారు ముఖ్యమంత్రిగా అనేక రకాల స్వరాలతో గంభీరంగా అనేక మంది నాయకులు మాట్లాడుతూ ఉంటే నిర్మలమయిన మనస్సుతో, ఫైల్ వెనుక ఫైల్ చూస్తూ ఉండేవారు. వారు ఒక వైపు మాటలు వింటూనే మరొక వైపు ఫైల్ చూస్తూ ఉండేవారు. ఎవరయినా ఆవేశంగా మాట్లాడుతూ ఉంటే ఆశ్చర్యంగా చూసేవారు లేకపోతే నవ్వుతూ చూసేవారు తప్ప దిగ్భ్రాంతి చెందడం ఎప్పుడూ నేను చూడలేదు. అటువంటి వ్యక్తి ఇకలేరు అంటే బాధ పడతాము. పుట్టడం, మరణించడం సహజం. ఈనాడు రాజ్యాలు లేకపోయినా, ప్రస్తుత ప్రజాస్వామ్యంలో వారు రాజుగా పుట్టి రాజుగా పోయారు. వారు ధన్యులు, గొప్ప

మహానుభావులు. వారి జీవిత విధానాలు చూసి గర్వపడాలి. ఆ విధానాలను ఆచరణయోగ్యంగా చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రత్యేకంగా ఆయన స్వభావం గురించి చెప్పదలచాను. పర్సనల్‌గా ఆయన క్యాబినెట్‌లో పని చేసే భాగ్యం నాకు దక్కింది. ఆయన ముఖ్యమంత్రిగా ఇక్కడకు వచ్చినప్పుడు పవిత్రన్ అనే ఐ.పి.ఎస్. అధికారి పని చేసేవారు. అంతకు ముందు ఎలక్షన్ పిటీషన్‌కి సంబంధించి ఆయన ఒక ఎస్.పి.గా సాక్ష్యాన్ని ఇచ్చారు. ఆ సాక్ష్యం ఆధారంగా ఎలక్షన్ పిటీషన్‌ని ఆయనకు వ్యతిరేకంగా కొట్టివేయడం జరిగింది. అప్పుడు ఆయన సెంట్రల్ మినిస్టర్ షిప్ కోల్పోయారు. తిరిగి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ ఐ.పి.ఎస్ అధికారి ఇక్కడ కమీషనర్‌గా ఉన్నారు. పవిత్రన్ గారు ఇక ఇంటికి వెళ్ళవలసి ఉంటుందని అందరూ అనుకున్నారు. కాని చెన్నారెడ్డిగారు తాను ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలము కమీషనర్‌ని గౌరవించారు.ఎంతో పెద్ద హృదయం కలిగిన వ్యక్తి అని ఈ సందర్భంగా నేను చెప్పదలచాను. ఆ విధంగా చేయాలంటే ఎంతో గొప్ప మనస్సు కావాలి. హీవాజ్ పొలిటీషియన్ స్టేట్స్‌మెన్‌గా ముఖ్యమంత్రి వర్ణించారు. ఒక స్టేట్స్‌మెన్ పొలిటికల్ సిస్టమ్‌లో ఉన్నారు. అటువంటి ఏకైక వ్యక్తి చెన్నారెడ్డిగారు. ఎంతో సహృదయులు. ఈ హాలులో ఎంతో ఆవేశపూరితమయిన మాటలు మాట్లాడిన అనంతరం రాజకీయ నాయకులు రాజీ పడతారు. తన స్వార్ధానికే రాజీ అనేది ఉంటుంది. కాని రాజకీయాలలో నూటికి తొంభై శాతం హృదయపూర్వక రాజీ అనేది ఉండదు. కాని ఆయన రాజీపడ్డారు అంటే మనస్ఫూర్తిగా రాజీ పడేవారు. కాని రాజకీయ ప్రయోజనాలకు రాజీపడేవారు కాదు. నూటికి నూరు శాతం రాజీపడే వ్యక్తి. ఈనాడు పొలిటీషియన్‌కి వారి ఫ్యామిలీ బర్డన్‌గా అయిపోతోంది. ఇటువంటి విషయాలలో చాలా జాగ్రత్త అవసరం. ఆయన అదృష్టం ఏమిటంటే, వారి కుటుంబం వారికి ఉపకరించింది. కొడుకయిన రవీంద్రారెడ్డి తన కిడ్నీని ఇచ్చి తన తండ్రికి తెలియకుండా ఆ ట్రాన్స్‌ప్లాన్‌టేషన్ జరిగింది. ఎందుకంటే ఈ విషయం అసెంబ్లీలో పూర్వం ప్రస్తావనకు వచ్చింది. ఇది అవసరమయిన విషయం కాబట్టి దగ్గర ఉండి చూసాను కాబట్టి చెబుతున్నాను. తండ్రికి ఈ విషయం గురించి ఐడియా లేదు. కొడుకు అమెరికాలో తన కిడ్నీ సూట్ అవుతుందో లేదో అనేది పరీక్ష చేయించుకొని ఈ ట్రాన్స్‌ప్లాన్‌టేషన్ చేయించడం జరిగింది. ఈ విషయం అంతా తండ్రికి తెలియదు. అటువంటి మహానుభావుడి కొడుకు రవీంద్రారెడ్డి. ఆయన త్యాగమూర్తి. చెన్నారెడ్డిగారి సక్సెస్ వెనుక వారి తెలివితేటలు,ధైర్యం, ఆదర్శాలతోబాటు వారి కుటుంబం కూడా ఉంది. సావిత్రమ్మవంటి మహానుభావురాలు వారి వెనక ఉంది. వీరంతా కూడా వారి సక్సెస్‌కు ఒక విధంగా కారకులు. నేను చిన్న వయసులోనే వారి క్యాబినెట్‌లో పనిచేసాను. నా అదృష్టం శాసన సభా వ్యవహారాల మంత్రిగా, నాకు అందుబాటులో ప్రక్కనే ఉండాలనే కోర్కెతో అక్కడ సీటు వేయించుకున్నట్లు నా దృష్టికి వచ్చింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్లానింగ్‌కి సంబంధించి క్యాబినెట్ మీటింగ్ మంత్రులతో, చీఫ్ సెక్రటరీసుతో, సెక్రటరీస్‌తో ఉండగా, కొన్ని నిమిషాలు ఆలస్యంగా వస్తున్నాను. బాపిరాజుగారిని మీటింగ్ ప్రిసైడ్ చేయువలసిందిగా తన సెక్రటరీ కుమారస్వామి ద్వారా చెప్పించారు. నాకు అప్పుడు చిన్న వయసు. నాకు, అక్కడ ఉన్న మంత్రులకు ఆశ్చర్యం వేసింది. చెన్నారెడ్డిగారు వచ్చేవరకు ఆగుదామని మేము తీర్మానం చేసుకున్నాము. ఈ రోజు తాను రావడం లేదు, బాపిరాజుగారిని ప్రిసైడ్ చేయవలసిందిగా సెక్రటరీతో కబురు చేశారు. తరువాత వచ్చి ఆల్ఫబెటికల్‌గా నువ్వు రెండవ వ్యక్తి కాదు. వడ్డవల్లి నువ్వు సెకండ్ మ్యాన్ అని అన్నారు. అటువంటి మహానుభావులు ఆయన.

అప్పుడు నా వయస్సు ఏమిటి, నా అనుభవం ఏమిటి? ఎంతో పెద్ద హృదయం కలిగిన మనిషి. తెలంగాణా అంటే వారికి ఉన్న సానుభూతికి ఎవరయినా చేతులు ఎత్తి నమస్కరించక తప్పదు. ఎంతో వెనుక బడిన తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. అది వారిలోని గొప్పతనము 'కాటన్' దొరనే మరిపించిన మహానుభావుడు. ఈనాడు సైక్లోన్ ఉన్నా మనం అంతా ఇంకా బ్రతికే ఉన్నామంటే ఆ మహానుభావుడే అని గుర్తుంచుకోవాలి. ఈనాడు బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌ను ఏ విధంగా డెవలప్ చేస్తున్నామో, ఆ విధంగా వారు బ్యాక్‌వర్డ్ ఏరియాని డెవలప్ చేశారు. ఈ రాష్ట్రంలో నక్సలైట్ల సానుభూతి చూసిన ఏకైక వ్యక్తి ఆయన. వారు తమ ప్యూస్ట్ పూర్తిగా ఇచ్చి ఉంటే అది మన అదృష్టం అయ్యేది. కాని ఆయన పూర్తిగా ముఖ్యమంత్రిగా చేయలేకపోయారు కాబట్టి ఆయన ప్యూస్ మనం పూర్తిగా జీర్ణించుకోలేకపోయామనే బాధ ఉంది. ఆటువంటి మహానుభావుని కోల్పోవడం ఎంతో బాధగా ఉంది. వారి విధానాలను అనుసరిస్తూ, అదే అదృష్టంగా భావించాలి. ఈనాడు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ,వారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr.Speaker:- I have a list of Members who want to speak on the condolence motion. Kindly take as little time as possible so that all the Members could have opportunity to speak.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:-అధ్యక్షా, గౌరవనీయులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు, అప్పుడు హైదరాబాదు జిల్లాలో ఉన్న ప్రాంతాన్ని సెపరేట్ జిల్లాగా ఏర్పాటు చేయడం, రంగారెడ్డి జిల్లాగా అభివృద్ధి చేయడం, ఇదంతా వారు చేసిన కృషి ఫలితమే. ఈనాటికి మా జిల్లా ప్రజానీకం అది మరచిపోదు. ఈ సందర్భంగా ఆ విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో ఎంతో ప్రముఖ పాత్ర వహించారు. తన సొంత జిల్లాను అభివృద్ధి చేయడానికి ఎన్నో సందర్భాల్లో ఎంతో కృషి చేసారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రజాప్రతినిధులన్నా, ప్రజలనే ఎన్నుకోబడిన వ్యక్తులన్నా, ఏలాంటి స్థాయిలో ఉన్న వారినైన గౌరవంగా చూసే వ్యక్తి ఆయన. అధికారులను, ప్రజాప్రతినిధులను ఎప్పుడు కించపరచకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించే వారు. నేను జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో జిల్లా పరిషత్‌లకు, స్థానిక సంస్థలకు అధికారాలు తగ్గించారు. మీ చెన్నారెడ్డి నాయకత్వంలో ఇలా అధికారాలు తగ్గించడమన్నది అన్యాయ మని ఆయన దృష్టికి వివరించి తెలియజేయగా, అలా అధికారాలు తగ్గించిన విషయం తన దృష్టికి రాలేదని సంబంధిత పంచాయితీ రాజ్ మంత్రితో మాట్లాడి ఆయనని మందలించారని తెలిసిందని తెలియజేస్తున్నాను. వారు గవర్నర్‌గా, ఉన్న సందర్భంలో ఎక్కడకు వెళ్లినా, ప్రజల సమస్యలను తమ దృష్టికి రాగానే ఆ సంబంధిత గవర్నమెంటుకు ఇరవై,ముప్పై పేజీల అభిప్రాయం వ్రాసి పంపి వాటిని పరిష్కరించే వారు. అలా ప్రజలతో సత్‌సంబంధాలు ఏర్పరచుకొన్న మహా వ్యక్తి ఆయన. వారు, మొట్టమొదటగా మా జిల్లా మేడ్చల్ నియోజక వర్గం నుంచి గెలుపొంది ముఖ్యమంత్రి అయినారు. ఆ ప్రాంతం అభివృద్ధికి గాను ఎనలేని సేవలు చేసిన మహానుభావుడు. ఈ రోజు ఆయన మన మధ్య లేకపోవడం అన్నది మా జిల్లాకు, దేశానికి తీరని లోటని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వారు పోయే ముందు రోజున వారితో కలసి మధ్యాహ్న భోజనం చేసే అవకాశం నాకు కలిగింది. ఆయన ఎప్పుడూ ఎంతో ఉల్లాసంగా ఉండేవారు. ఆయనను ఇంత తొందరగా కోల్పోతామని ఊహించ లేదు. శ్రీ చెన్నారెడ్డి గారి మరణం దేశానికి, రాష్ట్రానికి ప్రత్యేకించి మా జిల్లాకి తీరని లోటు అని తెలియజేస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):-అధ్యక్ష మహోశయా, శ్రీ మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో నాకు పరిచయం ఉంది. అప్పుడు నేను అసెంబ్లీలో సభ్యునిగా వున్నాను. ఆయన దగ్గరకు ఏ రిప్రజంటేషన్ తీసుకువెళ్ళినా ఆయన ఇండిపెండెంట్‌గా నిర్ణయం చేస్తూ వుండేవారు. తొలుత ఆయా సంబంధిత విషయాలపై ఆర్గ్యూ చేసేవారు. ఆ తదుపరి మనం పాయింట్ ఎక్స్‌ప్లెయిన్ చేయగా ఆయన కన్విన్స్ అయ్యేవారు. జీ.వో.లు అడ్డువస్తే ఆయా జీ.వోలు కూడా మార్పించేవారు. ఆయనపై విమర్శలు కూడా వచ్చాయి. నేను కూడా కొన్ని కొన్ని సందర్భాలలో విమర్శించినా ఆయన సక్రమమైన పద్ధతిలో తీసుకునేవారు. ఆయన ముఖ్యమంత్రిగా వున్న సమయంలో తులాభారం విషయంలో నెగెటివ్ స్టేట్‌మెంట్ ఇచ్చారేమని నన్ను పిలిచి అడిగారు. నేనేమి చెప్పానంటే ఆ విషయంలో సివిల్ ఫెడరేషన్ వారు కామెంట్స్ చేసారు. దానిలో న్యాయం వుందని నేను అనుకుంటున్నానని వారికి ఎక్స్‌ప్లెయిన్ చేసాను. ఆతరువాత ఆయన వారు కన్‌విన్స్ అయ్యారు. ఆయన మన రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేసిన మాట వాస్తవం. తెలంగాణా ఉద్యమంలో తెలంగాణా డెవలప్ కావాలని కోరారు. మేమూ అలా కోరినవారమే. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని కూడా ఒక ఉద్యమానికి నాంది చేసారు. ఏదేమైనా ఆయన జీవితం ధన్యమైనది. ప్రజా సేవలో నిగ్గుతేలిన వ్యక్తి. గవర్నర్‌గా వున్నప్పుడు ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కొన్ని కాంట్రవర్సీస్ ఎదుర్కొన్న మాట వాస్తవమే. ఆయన ఏ విషయానికి జంకేవారు కాదు. ఆయన దేశభక్తుడు. రాష్ట్రానికి సేవ చేసిన మహోనుభావుడు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి: అధ్యక్షా, తమిళనాడు గవర్నర్, మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.శ్రీ మర్రి చెన్నారెడ్డి గారి మరణం ఈ రాష్ట్రానికి, దేశానికి తీరని లోటు. వారు అనేక ఉద్యమాలలో పాల్గొనటమే కాకుండా, నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్నారు. చిన్న వయస్సులోనే రాజకీయలలో ప్రవేశించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, నాలుగు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన సందర్భం మనందరికి తెలుసు. పంచాయిత్ రాజ్ మంత్రిగా అయితేనేమి, ముఖ్యమంత్రిగా అయితేనేమి ఆయన గ్రామాలను అభివృద్ధి చేయాలని రోడ్డు రవాణా సౌకర్యాలను కల్పించారు. గ్రామగ్రామానికి బస్సు, ఇంటింటికి దీపం అనే అనేక కార్యక్రమాలను చేపట్టి అందించారు. రాష్ట్రంలోని ఎంతోమంది నిరుద్యోగ యువకులను సెట్విన్ ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలను కల్పించారు. వారు నమ్మిన సిద్ధాంతాల కోసం ఎంతో కృషి చేసారు. వారు ఎవరితోను కాంప్రమైజ్ కాకుండా వారు నమ్మిన సిద్ధాంతాలకోసం పోరాటం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా వారు 1989వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఉండి గవర్నర్‌గారి స్పీచ్ సందర్భంలో రిప్లయి చేసారు. అది శాసనసభ చరిత్రలో వినడానికి ఎంతో హుందాగా, ఆదర్శమయిన ఉపన్యాసమని మనవి చేస్తున్నాను. నో కాన్ఫిడెన్స్ మోషన్ ఆయన ప్రభుత్వంపై పెట్టినప్పుడు నేను అపోజిషన్‌లో ఉండి మాట్లాడాను. అప్పుడు వారు నవ్వుతూ

కూర్చున్నారు. తర్వాత వాటికి సరయిన సమాధానాలు ఇచ్చారే తప్ప వెంటనే స్పందించలేదని మనవి చేస్తున్నాను. విమర్శలను మంచిగా స్వీకరించేవారు. ప్రజలతో ఆయన సత్సంబంధాలను పెట్టుకున్నారు. ప్రజా సమస్యలను తీర్చడానికి పోరాటం చేసిన వ్యక్తి ఆయననని మనవి చేస్తున్నాను. మన రాష్ట్ర, దేశ ప్రజలు ఆయనను ఎన్నటికి మరచిపోరు. ఆయనకు ప్రజలలో ప్రత్యేక స్థానం వుంది. వారు మన మధ్య లేకపోవడం తీరని లోటని ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

మ. 12-10 శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, డా. మర్రి చెన్నారెడ్డి గారి మరణం వలన మన రాష్ట్రానికి, మన జాతికి తీరని నష్టం ఏర్పడిన మాట వాస్తవం. ఆయన రైతుబిడ్డగా, విద్యావంతుడుగా, రాజకీయ నాయకుడుగా, ఉద్యమకారుడుగా ఎన్నదగిన వ్యక్తి. ఆయనని ఎన్నటికి ఎవ్వరూ మరచిపోకూడని వ్యక్తి. ఆయన తెలంగాణా ఉద్యమాన్ని చేపట్టి వీరోచిత పోరాటం చేసిన వ్యక్తి. ఆనాడు తెలంగాణాలో 14 పార్లమెంటరీ సీట్లు వుంటే అందులో 11 పార్లమెంటు సీట్లను గెలిచారు. తర్వాత ఆయన కార్యదీక్షతను, పట్టుదలను గమనించి శ్రీమతి ఇందిరాగాంధీగారు కాంగ్రెసులోకి తీసుకునే విధంగా ప్రయత్నించడం, కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చేందుకు వీలుగా అదిష్ఠానవర్గం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శ్రీ చెన్నారెడ్డిగారిని నియమించడం జరిగింది. ఆయన అన్ని విధాలా అధికారంలోకి వచ్చినతర్వాత ముఖ్యమంత్రిగాను, రాజకీయ నాయకునిగాను సమర్థవంతంగా పనిచేసారు. ఆయన రాజకీయ నాయకులంతా తమ చెప్పుచేతలలో ఉండాలనుకునే వ్యక్తి కాదు. అందరిని సమానంగా చూసే వ్యక్తి. లోపాలుంటే బాహాటంగా పిలిచి చెప్పగల సామర్థ్యం, శక్తిగల వ్యక్తి. అవసరమయితే సలహాలు కూడా ఇచ్చేవారు. ఆయన నాకు విద్యార్థి దశనుంచి తెలుసు. ఎం.ఎల్.ఏగా ఉన్నప్పుడు తెలుసు. మా ఫ్లోర్ లీడర్ చెప్పినట్లుగా ఆయన ఎంతటి పదవిలో ఉన్నా, ఎప్పుడయినా సరే ప్రతిపక్ష నాయకులతో నయినా సరే, పరిస్థితులను అవగాహన చేసుకునేందుకుగాను వారినందరిని పిలిచి మాట్లాడేవారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా అందరితో సమన్వయంగా ఉండేవారు ఆయన. అవసరమయితే ఆయన చిన్న, పెద్దా అన్న వివక్ష లేకుండా, రాజకీయులకు అతీతంగా ధైర్యంగా అందరితో మాట్లడేవారు. చిన్నవారిని ప్రోత్సహించేవారు. అందువలననే ఆయన రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగాను, రెండుసార్లు గవర్నర్‌గాను మన దేశ రాజకీయ చరిత్రలో మిగిలారు. 1991లో నేను పార్లమెంట్‌కు పోటీచేసి ఓడిపోయినప్పుడు రాజస్థాన్ గవర్నర్‌గా నియమింపబడిన శ్రీ మర్రి చెన్నారెడ్డి గారు ఒక విందులో మాట్లాడుతూ నాకు ధైర్యం చెప్పటం జరిగింది. ఓడిపోయానని ఫీలవ్వకుండా ఆ విందులో నన్ను సాదరంగా పలకరించారు. అప్పుడు శ్రీ మస్కతి గారు కూడా అక్కడ వున్నారు. ఆయన మామూలుగా ఉన్నప్పుడు అందరితోను రాజకీయాల కతీతంగా వ్యవహరించేవారు. ఆయననను రాజకీయాలలో ఎప్పటికి ఉండవలసిందిగానే అందరు కోరుకున్నారు. ఒకప్పుడు శ్రీ వి.వి. రాజుగారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అలా వారు ఉంటే బాగుంటుందని అనుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కాని వీరలా కాదు. రాష్ట్ర రాజకీయులలోను, ఇతరత్రాను ఆయన పార్లమెంటులో గాని, అసెంబ్లీలోగాని ఏదైనా విషయాన్ని చర్చించవలసి వచ్చినప్పుడు విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకునేవారు. ఫైల్‌పై సంతకం చేయవలసి

ఎప్పుడైనప్పుడు కూడా విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకునేవారు. నా అనుభవంలో ఆయన విమర్శలను, అపార్థాలను చిత్తశుద్ధితో ఎదుర్కొనేవారని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షాలకు కూడా విషయాలను వివరణాత్మకంగా తెలిపి పరిష్కరించగలిగిన ధైర్యంగల నాయకుడాయన. వ్యవసాయక్షరంగా, విద్యావిషయకంగా, రాజకీయంగా ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతాలను అభివృద్ధికొరకు పాటుపడ్డ వ్యక్తి ఆయన. రంగారెడ్డి జిల్లాను ఏర్పాటుచేసి అనేకమంది యువకులకు పారిశ్రామిక వాడల ఏర్పాటుతో ఉపాధిని కల్పించారు. యువకులకు ఉపాధి కల్పనా నిమిత్తం సెట్విన్ సంస్థను స్థాపించారు. భాగ్యనగరాభివృద్ధి నిమిత్తం హుడాను ఏర్పాటు చేసారు. మనమందరం ఆయన రాజకీయ చతురతను, మంచితనాన్ని గుర్తించాలి. ఆయన సేవలను మనం, మన రాష్ట్రం, దేశం మరచిపోరాదు. వారి మరణంపట్ల మనకు తీరని నష్టం కలిగింది. ఆయనలోని మంచితనాన్ని కొనియాడుతూ ఆయనను మనమెన్నటికి మరచిపోలేమని తెలుపుతున్నాను. ఆయన ఒక విందు సందర్భంలో నన్ను ఏవిధంగా సేదతీర్చారో నేనెన్నటికి మరచిపోలేను. ఆనాటి పరిస్థితి అలాంటిది. ఆయనిలా అన్నారు.

ڈاکٹر ایم چنا ریڈی صاحب نے ایک مرتبہ مجلس کے رکن اسمبلی مسٹر ابراہیم بن عبداللہ مسقطی صاحب سے کہا کہ آپ کے سالار ایم پی منتخب ہوگئے ہیں دوسرے بدم بال ریڈی صاحب الیکشن ہار گئے ہیں۔

ఆయన మరణంపట్ల నా ఆవేదనను తెలుపుతూ ముఖ్యమంత్రిగారు చేసిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పరుచూరు):- అధ్యక్షా, చెన్నారెడ్డి గారి మరణం రాష్ట్రానికి, దేశానికి తీరని లోటు. ముఖ్యమంత్రిగారు, ఇతరులంతా కూడా ఆయన గురించి చెప్పారు. వారందరి అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఆయన రాజకీయ జీవితాన్ని ఏవిధంగా ప్రారంభించిది, ఏవిధంగా ఉన్నత పదవులను అధిష్ఠించినది అందరికీ తెలిసినదే. 1977లో గనపా రామసింహారెడ్డి గారు చెన్నారెడ్డి గారి గూర్చి విందు సభలో విమర్శించినప్పుడు గవర్నర్‌గా ఆయన రాజీనామా చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తపరచినప్పుడు చిన్నవాడినైనప్పటికి వారితో నేను మాట్లాడాలని భావించాను. నాకు గవర్నర్‌గా ఆయనతో వారితో తిరుపతిలో మాట్లాడే అవకాశం లభించింది. అప్పుడు నేను వారితో మాట్లాడిన విషయాలు వివరణ విన్నమీదట ఆయన నాపట్ల మంచి అభిమానం ఏర్పరచుకున్నారు. అయితే నేను వారితో మాట్లాడేటప్పుడు నేను చిన్నవాన్ని, మీకు చెప్పగలిగేటంతవాణ్ణి కానని చెప్పినప్పటికి ఆయన నాపట్ల కనబరచిన అభిమానం నేను మరచిపోలేనిది. ఆయన ఆ విధంగా తన రాజకీయ జీవితంలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఉండేవారు. ఆయన 1977లో పదవికి రాజీనామా చేసినతర్వాత ఒక సమావేశం ఏర్పాటు చేసారు. అప్పుడు వెంగళరావు ముఖ్యమంత్రిగా, కాసు బ్రహ్మానందరెడ్డి ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంట్‌గా ఉండేవారు. జనతాపార్టీ అధికారంలో ఉంది. చర్చలో పెద్దలందరు పాల్గొన్నారు. సమావేశంలో శ్రీ హాషీం, భాగారెడ్డి ఇతరులంతా ఉన్నారు. నన్నుకూడా మాట్లాడమన్నారు. నాకున్న అనుభవంతో నా అభిప్రాయాలను క్లియర్‌గా వారికి చెప్పాను. శ్రీమతి ఇందిరాగాంధి వారిని కాంగ్రెసు పార్టీలోనికి తీసుకునేందుకు, హైదరాబాదు వచ్చి నాటి ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంటు

కాసు బ్రహ్మానందరెడ్డితో రాత్రి 12 గం.లకు చర్చలు జరిపారు. అలాంటి సందర్భంలో వారిని నేను మీరు ఆలోచించి నిర్ణయం తీసుకోండని తెలిపాను. ఏది ఏమయినప్పటికి ఆయన ఆనాడు ఇందిరాగాంధి గారి కాంగ్రెసులో చేరడంజరిగింది. తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న దేవరాజ్ అర్స్, నాదెండ్ల భాస్కరరావు, మల్లిఖార్జున్ వంటి ఎందరో పెద్దలు ఉన్నారు. ఆయన తాను చేయదలుకున్నది ఎవరు ఏమనుకున్నా సరే, మంచిదనుకున్నప్పుడు తప్పనిసరిగా చేసేవారు. తప్పును ఎవరైనా వేలెత్తి చూపితే సదవగాహనతో దానిని దిద్దుకునేవారు కాని ఎవరిని కించపరచేవారు కాదు. ఏ విషయంలోను ఆయన ఇన్ఫిరియర్‌గా ఫీల్ అయ్యేవారు కాదు. అతను అందరి పట్ల ప్రేమ, అభిమానాలను వెలిబుచ్చే వ్యక్తి. అలాంటి వ్యక్తిని మనము మరచిపోకూడదు. మరచిపోలేము. అలాంటి వ్యక్తిని కోల్పోవటం మన రాష్ట్రం, మన దేశం దురదృష్టం. నాకు తెలిసినంతవరకు ఆయన అందరికి సమాన అవకాశాలను కల్పించాలనుకునే వ్యక్తి. అందుకోసం కృషిచేసిన వ్యక్తి. మ.12-20 మా చిన్నబ్బాయి అమెరికానుంచి వస్తున్నాడు. మా అబ్బాయి వివాహానికి మద్రాసు వెళ్ళి హోటల్‌లో దిగాము. శ్రీ వెంకటరెడ్డి గారు హోటల్‌లో దిగారని శ్రీ శశిధర్‌రెడ్డి గారు వారికి తెలియజేయగానే రాజ్‌భవన్ నుండి కారు పంపించి హోటల్‌లో ఎందుకు దిగావు, ఇది పద్ధతి కాదు అన్నారు. సాయంత్రంపూట మా మిత్రుడు రాంరెడ్డిగారిని, నన్ను స్పెషల్ ఇన్విటేషన్‌మీద డిన్నర్‌కు పిలిపించారు. వారి కుటుంబంలోని పిల్లలందరితో భోజనం ఏర్పాటుచేసినటువంటి వ్యక్తి. That is why I say he is a man of love and affection. He is a born leader. ఆయన ఎంతో లీడర్ అయినప్పటికి కూడా పుట్టుకతోటే సహజ గుణాలు వస్తాయని మనవి చేస్తున్నాను. He is a man of determination, a man of decision and a man of discetion.ఆయన మూర్తీభవించిన వ్యక్తి అని చెప్పడానికి వెనుకాడడం లేదని మీకు మనవి చేస్తున్నాను. అంతేకాదు He is one of the distinguished Parliamentarians in the country. He is a freedom fighter who fight against Nizans feudelism and led the movement. He has got organisational ability and capacity. ఇవన్ని మనము ఆలోచించుకోవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. He is not only a Politician, but also a rare statesman. He got basic qualities of a statesman. అతని ఫాలోయర్స్, అభిమానులు He is adored by his followers. He has love for the people. These are basic qualities of Dr. Chenna Reddy. అతను చనిపోయినప్పుడు అటువంటి వాక్యూమ్‌ను, అటువంటి వాయిడ్‌ను ఫిల్ చేయుటమంటే చాలా తీరని నష్టమని నేను మనవి చేస్తున్నాను. ఆయన పబ్లిక్ లైఫ్‌లో ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, కేంద్రమంత్రిగా పనిచేసారు. ఆయన జీవితంలో ముఖ్యమంత్రి కావాలని ఆశించి ముఖ్యమంత్రి అయ్యారు. దురదృష్టం ఏమంటే పూర్వాపరాలకు పోకుండా ముఖ్యమంత్రిగా తీసివేసారు. ఎందుకు తీసివేసారో కారణాలు ఎవరికి అర్థంకావు. 1978లో ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు ఉన్నారు. రాజకీయాలలో సమర్థవంతమైన వారికి శక్తివంతంగా పెరగడానికి వీలులేనటువంటి సిద్ధాంతానికి బలయినవాడు చెన్నారెడ్డి గారు అని మనవి చేస్తున్నాను. 1984లోకూడా ముఖ్యమంత్రి పదవినుంచి తీసివేయడం జరిగింది. చెన్నారెడ్డి గారు బయటవుంటే ఉద్యమాలు తీసుకొచ్చే ప్రమాదం వుందనే అభిప్రాయంతో

ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా పంపించారు. తర్వాత పంజాబ్ ముఖ్యమంత్రిని తీసివేసి పంజాబ్ గవర్నర్‌గా పంపించారు. ఆయన పంజాబ్ గవర్నర్‌గా రాజీనామా చేసారు. మరల రాష్ట్రానికి నీవే దిక్కు అని 1989లో పి.సి.సి. పదవిని కట్టబెట్టడం జరిగింది. ఆయన కోటి సంతకాల ఉద్యమాన్ని లేవదీసి ఆ పత్రాన్ని రాష్ట్రపతికి పంపించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది 180 నుంచి 190 దాకా సీట్లు గెలుస్తామని చెప్పిన వ్యక్తి. తెలుగుదేశం వేవ్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారానికి తీసుకొని వచ్చినటువంటి వ్యక్తి శ్రీ చెన్నారెడ్డి గారని మనవి చేస్తున్నాను. He is a born leader; he is a veteran leader

ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటని మనవి చేస్తున్నాను. శ్రీ శశిధర్‌రెడ్డి గారు శాసనసభ్యులుగా ఉన్నారు. వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- పెద్దలు శ్రీ చెన్నారెడ్డి గారి మరణంపట్ల ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. రాజకీయ వైవిధ్యంతో కూడినటువంటి జీవితం ఆయనది. సమైక్య ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి ప్రత్యేక తెలంగాణా కావాలని ఆయన కోరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయనలో సంకుచిత భావం లేకుండా రాష్ట్ర పురోభివృద్ధి కోసం పాటుపడిన సంగతి మనందరికి కనిపించింది. ఆంధ్ర ప్రాంతం బాగా అభివృద్ధి అయినది, తెలంగాణా ప్రాంతం బాగా వెనుకబడినది అని ఆయన చెప్పారు. ఆంధ్ర ప్రాంతంలో సైక్లోన్ వచ్చినప్పుడు ప్రపంచ బ్యాంకును ఒప్పించి, మెప్పించి,. పరిష్కరించినటువంటి వ్యక్తి ఆయన. ఆంధ్ర ప్రాంత ప్రజలు మరిచిపోరు. మేజర్ ప్రాజెక్టులలో పనిచేస్తున్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను మార్చడానికి 6 పాయింటు ఫార్ములా అడ్డు వస్తుందని దానిని తొలగించడానిక ప్రయత్నం చేయాలని అన్ని పార్టీల యొక్క అభిప్రాయాన్ని చూరగొనడానికి ప్రయత్నం చేసారు. ఉద్యోగస్థులకు పనిలేకుండా కొన్ని వందల కోట్ల రూపాయలు జీతాలు ఇస్తున్నాము అని, ఈ సమస్యను పరిష్కరించాలని అనుకున్నారు. ఇప్పటికి కూడా ఆ సమస్య పరిష్కారం కానటువంటి అంశం. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రెండుసార్లు అనూహ్యమైన రీతిలో వచ్చారు. 1978లో అర్సు కాంగ్రెస్ వేరే వుంది. కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకత్వం క్రింద, రాజకీయ వాదుల అభిప్రాయానికి భిన్నంగా రాష్ట్రంలో అధికారానికి వచ్చారు. అప్పుడు జనతా పార్టీ వేవ్ ఉన్నది. అది ఒక చారిత్రాత్మకమైన తీర్పు. శ్రీ ఎన్.టి.రామారావు గారు సుమారు 61/2 సంవత్సరాలు పరిపాలించిన తరువాత ఈ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీకి అవకాశం వచ్చి చెన్నారెడ్డి గారికి అవకాశం కల్గింది. ఈ రెండు సందర్భాలలో కూడా పరిపాలనాధక్ష్యులుగా చాలామంది మన్ననలను పొందారు. మా పార్టీ నో కాన్ఫిడెన్సు మోషన్‌కు సరైన టైము కాదని చెప్పాము. అన్ని అపోజిషన్ పార్టీస్ కలసి నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టారు. నో కాన్ఫిడెన్స్ మోషన్‌తో విమర్శ చేసింది కూడా సద్విమర్శగా తీసుకొంటూ నోటు కాగితాలు లేకుండా ప్రతి పాయింటును ఆన్సర్ చేసారు. మాన్యులు శ్రీ ఎన్.టి. రామారావు గారితో మొదలుపెట్టి 1-15 నిమిషాల సేపు అనర్గళంగా చెప్పి తన బాధ్యతను నిర్వర్తించారు. We cannot forget it. ఫ్లోర్ లీడరుగా నాకు ఉన్నటువంటి అనుబంధరీత్యా ఇప్పుడు చంద్రబాబునాయుడు గారు మీటింగ్సుకు పిలిచినట్లు ఫ్లోర్

లీడర్సును కో-ఆర్డినేట్ చేస్తూ అందరి అభిప్రాయాలు తీసుకోడానికి ప్రయత్నాలు చేసారు. రాజకీయ సిద్ధాంతాలలో విభేధాలు ఉన్నాయి. We differed with him on several occasions.

ఆయన రాష్ట్ర గవర్నర్‌గా 4 చోట్ల చేశారు. కేంద్ర మంత్రిగా రెండు సార్లు ముఖ్యమంత్రిగా చేశారు. ఆయన యొక్క జీవితం వైవిధ్యంతో కూడిన జీవితం అయినా దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసినటువంటి సేవలు రీత్యా మనందరం గుర్తుంచుకోవాలి.మ. 12-30:అందుకని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, వారి ఇద్దరి కొడుకుల్ని కూడా ఇంతకుముందే పరామర్శించినప్పటికి, ఈ సభాముఖంగా వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. చెన్నారెడ్డి గారి మరణం ఈ రాష్ట్రానికే కాదు దేశానికి కూడా ఎంతో లోటు. ముఖ్యంగా మా ప్రాంతానికి, మా నియోజకవర్గానికి ఆయన ఒక పెద్ద దిక్కుగా ఉండేవారు కాబట్టి మాకు పెద్ద లోటు అని భావిస్తున్నాను. ఈ రోజు ఆయన గురించి చాలామంది పెద్దలు చెప్పడం జరిగినా, వారి కొడుకులు కన్నా నాకు ఏది తక్కువ అయినప్పటికి, మేము చిన్నగా ఉన్నప్పుడు మా ప్రాంతం అంతా వెనుకబడిన ప్రాంతం అని గుర్తించి, విద్యార్థులకు పెద్ద హాస్టల్ కట్టించి, ఆ ప్రాంతాన్ని బాగా అభివృద్ధిపరచడం జరిగింది. అదేవిధంగా ఒక జూనియర్ కాలాశాల స్థాపించడమే కాకుండా, వికారాబాద్ ప్రాంతంలో ఒక మంచి డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటుచేయుటం జరిగింది. నేను రిప్రజంట్ చేస్తున్న వికారాబాద్ నియోజకవర్గం నుండి వారు ఇంతకుముందు రెండుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నిక కావడం జరిగింది. ఆ రోజుల్లో మా పెద్దవాళ్లంతా అనుకొంటూ ఉండేవారు. మర్రిపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు శాసనసభ్యులు గవర్నర్లుగా వ్యవహరిస్తున్నారని సంతోషపడేవారు. నేను అగ్రికల్చర్ యూనివర్సిటీలో స్టూడెంట్ లీడర్‌గా ఉన్నప్పుడు, మా కాలేజ్ యాన్యువల్ డే ఫంక్షన్‌కు ఆహ్వానించేందుకు వెళ్లాం. నేను అప్పుడు వారితో చెప్పాను. నేను మీ ప్రాంతంవాడిని, మా కాలేజి యాన్యువల్ డే ఫంక్షన్‌కు రావాలని చెప్పిన వెంటనే వారు అక్కడకు రావడం జరిగింది. ఆనాడు తెలంగాణాలోని స్టూడెంట్స్ అందరు వారి యొక్క స్పీచ్‌ను వినేందుకు తహతహలాడేవారు. ఆ ఫంక్షన్‌లో ఆయన ఒక మాట చెప్పారు. There is no culture without agriculture.అని. ఆ మాట చెప్పగానే విద్యార్థులంతా ఈలలు వేసి ఉర్రూతలూగారు. ఏ విధంగా అభివృద్ధి లేని, గుర్తింపు పొందని మా ప్రాంత అభివృద్ధికి గుర్తింపు సాదించిపెట్టేందుకుగాను కృషిచేసిన మహానీయుడు అని ఈ సందర్భంగా వారిని కొనియాడుతూ, వారు లేని లోటు రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా అని గుర్తు చేస్తూ, వారి మరణంపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని ఆమోదిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, కీ.శే. డా. మర్రి చెన్నారెడ్డి మరణానికి సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ పక్షాన బలపరుస్తున్నాను.

అధ్యక్షా, నాకంటే ముందు మాట్లాడిన పెద్దలు చాలా వివరంగా వారి, వారి

అనుభవాలు చెప్పడం జరిగింది. అధ్యక్షా, డా. చెన్నారెడ్డిగారు వివిధ పదవులు నిర్వహించటంజరిగింది. అందులో ప్రధానంగా ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, గవర్నర్‌గా, అంతకంటే ఈ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, అన్నింటికన్న ముఖ్యంగా ఉద్యమ నాయకుడుగా వారు పోరాటపటిమ చూపారు. వారు ఏ పదవి నిర్వహించినా ఆ పదవికి న్యాయం చేయటమే కాకుండా, భావితరాల వాళ్ళకు ఒక ఆదర్శవంతుడిగా, వారు చేసిన కార్యక్రమాలు మనకెప్పటికి గుర్తుండిపోతాయి. అధ్యక్షా, 1969లో వారు ప్రత్యేక తెలంగాణా ఉద్యమం నిర్వహిస్తున్నప్పుడు నేను వారితో కలిసి పనిచేసాను. వారు అరెస్ట్ అయ్యే రెండు రోజులముందు మమ్మల్ని అరెస్ట్ చేసి, ముషీరాబాద్ జైలులో మామూలు నేరస్థులను ఉంచే సెల్‌లో పెట్టడం జరిగింది. రెండు రోజుల తర్వాత చెన్నారెడ్డి గారు కూడా అరెస్ట్ అయి ముషీరాబాద్ జైలుకు వచ్చినప్పుడు, మమ్మల్ని సాధారణ సెల్‌లో ఉంచిన సంగతి తెల్సుకొని, అక్కడ ఉండే జైలు అధికారులను మందలించడంజరిగింది. అంతేకాకుండా ఆయన ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఒక ప్రక్క నడుపుతూ, మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ తరఫున ఏ ఉద్యమాలు జరిగినా, వాటికి చేయూత నిచ్చేవారు. ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన తరువాత, వారు నిర్వహించిన పాత్ర చాలా ప్రాముఖ్యమైనది. ఆయన తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కావాలని కోరుకొన్నా, మిగతా ప్రాంతాలకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. 1980 సంవత్సరంలో వారు ఆరోగ్యరీతా బాగా లేనప్పటికి అప్పుడు వచ్చిన తుఫానుపట్ల ఆందోళన తెలియజేస్తూ, కోస్తా ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని,చాల తక్కువ కాలంలో,కోస్తా ప్రాంతలలో డ్రాయిన్‌ని మరమ్మత్తులకు వరల్డ్ బ్యాంకు నుండి ఋణం తెప్పించి, అభివృద్ధి చేయడం జరిగింది. ఆ ప్రాంతం ప్రజలపట్ల చెన్నారెడ్డి గారికి ఉన్న శ్రద్ధ దీనిబట్టి మనకి అర్థం అవుతుంది.

ఆనాడు జంటనగరాలలో మంచినీటి కొరత చాలా ఎక్కువగా ఉన్నది. హైదరాబాద్‌కు కృష్ణా నీళ్లు తీసుకురావాలా, గోదావరి నీళ్లు తీసుకురావాలా అని సమస్య వచ్చినప్పుడు బాగా సుదీర్ఘమైన చర్చలకు అవకాశం ఇచ్చి, కృష్ణా నదీజలాలను తీసుకురావడానికి నిర్ణయం చేయడం జరిగింది.

గతంలో ఒక ప్రక్కన తెలంగాణా ఉద్యమం నిర్వహిస్తూనే, మరొక ప్రక్క బంగ్లాదేశ్ శరణార్థులను ఆదుకోవడానికి, ఆయన మనుషులందరిని ఆదేశించారు - ఒక్కొక్కరు ఒక బంగ్లాదేశ్ శరణార్థులను ఆదుకోవాలని, ఇంటిలో పెట్టుకోవాలని చెప్పడం జరిగింది.

మరొక్క విషయం ఇక్కడ చెప్పాలి. వారితోపాటు ఇక్కడ మేము శాసనసభ్యులుగా పనిచేసే అవకాశం చాలామందికి కలిగింది. వారు ఎప్పుడు అనేవారు - అధికారంలో ఉన్నాం కాబట్టి మన ప్రభుత్వం చేసే ప్రతి పనిని మనం సమర్థించవలసిన అవసరం లేదు, ప్రజా సమస్యల గురించి, ప్రజావసరాల గురించి శాసన సభలో చర్చకు వచ్చినప్పుడు నిర్మొహమాటంగా చర్చించాలని, అంటు ప్రోత్సాహం ఇచ్చేవారు.అటువంచి భావన అందరికి ఉండదు. అందువలన, ఏది ఏమైనా డా. మర్రి చెన్నారెడ్డి గారి మరణం మన రాష్ట్రానికే కాదు, కాంగ్రెసు పార్టీకే కాదు, యావత్ దేశానికి లోటు కల్గింస్తుందని భావిస్తూ, వారి మృతికి సంతాపం తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్‌పూర్):- అధ్యక్షా, అలుపెరుగని, అవిశ్రాంత రాజకీయ యోధుడు డా. మర్రి చెన్నారెడ్డి గారు. ఈరోజు మన మధ్య లేని విషయాన్ని మనందరం జీర్ణించుకోలేకపోతున్నాం. వారి మరణం రాష్ట్రానికే కాదు, భారతదేశానికే గొడ్డలిపెట్టుగా భావించవలసి వస్తున్నది. గత 50 సం.లుగా వారు ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారు. రాష్ట్రాభివృద్ధికొరకు అనేక ప్రజాసేవలో నిమగ్నమై, ఒక్క ఫుల్ - టైమ్ రాజకీయవేత్తగా అనేక అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు.మ.12-40 మేము తెలంగాణా ప్రజా సమితి ఉద్యమంలో వారితో ఉన్నప్పుడు వారి ఉపన్యాసాలు విని ఆనాడు రాజకీయాలపైపు మళ్ళే పరిస్థితి కలిగింది. వారియొక్క ఉరూతలూరించే ఉపన్యాసాలు విని, తెలంగాణా ప్రజాసమితి యొక్క స్ఫూర్తితో అనేక మంది ఆకర్షితులైనారు. చిన్నప్పటి నుంచి కూడా ఆయన ఉపన్యాసాలు విన్నాను. ఆయన ఫుల్‌టైమ్ రాజకీయవేత్తగా అనేక అభివృద్ధికార్యక్రమాలు చేశారు. ఆయన నాయకత్వంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కోసంగాని,ఉభయ గోదావరి జిల్లాలఅభివృద్ధి కోసం కాని అనేక విధాలుగా కృషి చేశారు. ఎంపిగా,అనేక ఇతర పదవులలో వుండడం వారియొక్క స్ఫూర్తితో మేమందరం కూడా ముందుకు రావడం జరిగింది. వారు ఆ ఉద్యమాన్ని నడిపి సిక్సు పాయింటు ఫార్ములాను తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కొరకు తెచ్చారు. తెలంగాణా ప్రాంతమే కాకుండా ఏ ప్రాంతానికివెళ్లినా కూడా ఆయనకు స్వాగతం లభించేది. ఆయన ముఖ్యమంత్రిగా ఉండడం నేను అదృష్టంగా భావిస్తున్నాను. సంవత్సరం పాటు ఆయనతో-ముఖ్యంత్రిగా ఉన్నపుడు సభలో వారితో కలిసి వుండడం మా అదృష్టంగా భావిస్తున్నాము. వారి యొక్క పోరాటపటిమ, వారియొక్క వాక్చాతుర్యం, అడ్మినిస్ట్రేషన్, వారియొక్క సాన్నిహిత్యం అదృష్టంగా భావిస్తున్నాను. వారి గురించి చాలామంది సభ్యులు చెప్పారు. వారు లేని లోటు తీర్చలేనిది. వారి స్ఫూర్తిని, ఆశయాన్ని ఆధారంగా తీసుకుని ముఖ్యంగా తెలంగాణాప్రాంతం అభివృద్ధి విషయంలో మేము తప్పకుండా కృషి చేయడం జరుగుతుంది. వారు చనిపోయినా, ఇంకా బ్రతికి వున్నట్లు భావన కల్పించారని మనవి చేస్తున్నాను.గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన సానుభూతి, సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ, వారికుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియ చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట్):- అధ్యక్షా, ఈనాడు డా. మర్రి చెన్నారెడ్డిగారి హఠాన్మరణానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వున్నాను. చెన్నారెడ్డి గారు ఒక రైతు బిడ్డగా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ,కేంద్రమంత్రిగా యావత్ భారతదేశంలోనే ఒక ప్రత్యేకమైన పేరు ప్రఖ్యాతులు గాంచిన నాయకుడుగా, వివిధ రాష్ట్రాలకు గవర్నరుగా ఆయన ఎన్నో పదవులను నిర్వహించి ఆపదవులకే ఒక గౌరవమైన వన్నెను తెచ్చిన అనుభవశాలి ఆయన. తాను అనుకున్నది సాధించడానికి ప్రయత్నించే వారు. మహానాయకుడిగా ఇందిరాగాంధీ లాంటి వారిని ఎదిరించి ఆనాడు ఎన్నో సాధించిన వ్యక్తిగా,శక్తిగా ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేసి ఒక ప్రత్యేకమైన పేరు తెచ్చారు. మహానాయకుడిగా ఈ ప్రాంతానిక ఎన్నో సేవలు చేసారు. కాంగ్రెసుపార్టీలోనే ఒక తిరుగులేని నాయకుడిగా, రాజకీయ చైతన్యం కలిగించే విధంగా వ్యవహరించారు. ఆయన లేనటువంటి లోటును ఎవరు కూడా పూర్తిచేయలేరు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని

తెలుపుతూ, ఆయన మరణానంతరం ముఖ్యమంత్రిగారు స్పందించి హైదరాబాదు నగర నడిబొడ్డులో ఆయనకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించినందుకు కూడా యీ సందర్భాంగా ముఖ్యమంత్రిగారికి కూడా నేను నాయొక్క అభినందలను తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ళ):-స్పీకర్ సార్, డిసెంబరు 2వ తేదీ ఉదయం డా. మర్రిచెన్నారెడ్డి గారు హఠాన్మరణం చెందడం జరిగింది. రాష్ట్రంలో ఒక రాజకీయవేత్తగా, మహానాయకుడుగా మరణించని సందర్భంగా నేను రంగారెడ్డి జిల్లావాసిగా ఆయన జీవితాన్ని అంచలంచెలుగా అధ్యయనం చేసిన పిరిస్థితుల్లో రాజీలేని పోరాటం చేసిన మహానాయకుడిగా భావించవలసిన వుంది. నేను విద్యార్థి నాయకుడుగా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లాలో అనేక ఉద్యమాలు నడిపిన పరిస్థితుల్లో, ఉద్యమ పరంపరలో ప్రజాసమస్యల మీద పోరాటం సాగించి పాజిటివ్ డైరెక్షన్‌లో స్వీకరించిన మహానాయకుడు. నిజాము ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగించి, చిన్న వయస్సులోనే పార్లమెంటు సభ్యుడిగా, శాసనసభ్యుడిగా ఒక వైవిధ్యం కలగిన నాయకుడిగా 50సం॥ ల రాజకీయ జీవతంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని అంత ఏత్తుకు ఎదిగిన నాయకుడు. మర్రి చెన్నారెడ్డి గారు మూడు పర్యాయాలు అతను సమర్థవంతమైన నాయకుడిగా చెప్పుకోవడానికి మనముందు ఉన్నచరిత్రచెపుతున్నద. ఒకసారి నేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు, ప్రాథమికస్థాయిలో తెలంగాణా ఉద్యమం సందర్భాంగా ఒకగేయాన్ని వ్రాసి పంపించడం జరిగింది. తెలంగాణా వెనుకబాటుతనానికి కె.ఎల్.రావుగారితో ఒక గైయాన్ని పంపించడం జరిగింది. చెన్నారెడ్డి గారు దాన్ని చూసి నన్ను పిలిపించి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు. డా.చెన్నారెడ్డి గారు 1978లో సారధ్యం వహించారు. దేశం మొత్తంలో జనతాపార్టీ వుండగా కాంగ్రేసునురాష్ట్రంలో ధైర్యాసాహసాలతో విశిష్ట వ్యక్తిగా నాయకత్వం వహించి గెలిపించి అధికారంలోకి తెచ్చిన ఘనత ,సామర్థ్యం ఆయనకు దక్కింది. కీ.శే. ఎన్.టి. రామారావు గారు సృష్టించిన ప్రభంజనంలో కూడా కాంగ్రెసు పార్టీని -అడ్రను లేని పరిస్థితులలో 1989లో గెలిపించారు. పెనుగాలిలో కొట్టుకుపోయిన కాంగ్రెస్ పార్టీని కూడా సమర్థవంతమైన నాయకత్వం వహించి రామారావుగారి ప్రభంజనాన్ని ధైర్యసాహసాలతో ఎదుర్కొని ఆ రోజుల్లో అధికారంలోకి తెచ్చిన ఘనత, సామర్థ్యం వుందని చెప్పాలి. మన రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు మారినా ఆయనకు ఒక విశిష్టమైన స్థానం వుంది. ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు త్రీవవాద సమస్యకు పరిష్కారం చేసారు. రాజకీయంతో పరిష్కారం చేయలేమని ఎక్కడా లేని విధంగా, తీవ్రవాదాన్ని పరిష్కారం చేసిన వ్యక్కి మర్రి చెన్నారెడ్డి గారు. యువకులు తీవ్రవాదంవైపు మళ్లుతున్న తరుణంలో వారికి స్వయం ఉపాధి పథకాలు కల్పించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండవ దశకు ప్రపంచబ్యాంకు నుంచి నిధులు తీసుకవచ్చి శరవేగంగా నిర్మించడానికి కృషిచేశారు. తెలంగాణా ఉద్యం ద్వారా కేంద్రప్రభుత్వంతో పోరాడి తెలంగాణా అభివృద్ధికి పరిష్కారంగా సిక్సుపాయింటు ఫార్ములా అందించారు. రంగారెడ్డి జిల్లాలో మంచినీటి పథకాలు నిర్మించి ప్రజలు మరువలేని విధంగా చేశారు. ప్రత్యేక జిల్లాగా స్థానం కల్పించారు. డా.మర్రి చెన్నారెడ్డిగారి జీవితం యువకులకు ఒక మార్గదర్శకంగా వుంటుందని భావించాలి. యీ తరుణంలో చెన్నారెడ్డి గారి కుటుంబానికి తెలుగు దేశం (ఎన్.టి.ఆర్) పార్టీ తరుపున, నా తరుపునా,సానుభూతిని, సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూర్): అధ్యక్షా, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారి మరణం రాష్ట్రానికి, దేశానికి తీరని లోటు ఆరవ శాసన సభలో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను మొదటిసారిగా శాసన సభ్యుడిగా ఎన్నిక కావడం జరిగింది. అనాగే 9వ శాసన సభలో కూడా, వారికి శాసన సభ అంటే ఎనలేని గౌరవం. వారిని చూసే ముఖ్యంగా ఈ వాక్యం చెప్పదలుచుకున్నాను. వారిని చూసి ఇప్పటి రాజకీయాలలో గల మంత్రులు, ముఖ్యమంత్రులు చాలా నేర్చుకోవాలి. 1978లో శాసనసభలో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు - వారు ఉదయం గం. 8-30లకు అసెంబ్లీకి వస్తే, సభ అడ్జర్న్ అయ్యేవరకు కూర్చునేవారు. తన సీటులో కూర్చుని ఫైల్స్ డిస్పోజ్ చెయ్యడం, హవుస్ ప్రొసీడింగ్స్ అటెన్టివ్‌గా విని, ఇంటర్‌ఫియర్ కావడం జరిగేది. వారికి ఒక విశిష్టమైన గుణం ఉంది. కొందరికి కొన్ని ఇష్టాలు, అయిష్టాలు ఉంటాయి. వాటిలో ఒకటి, రెండు చిన్న చిన్న పొరపాట్లు వారు చేసి ఉండవచ్చు. కక్ష సాధించే రాజకీయ ఇంటలెక్చువల్ స్టేట్స్‌మెన్ అనవచ్చును. అయితే వారిని గురించి ఒక చిన్న వాక్యం చెపుతాను. 1989లో వారు సి.ఎం. అయిన తరువాత అంతకు ముందు గల తెలుగుదేశం ప్రభుత్వం గాలేరు-నగరికి దాదాపు రు.33 కోట్లు క్యాబినెట్ క్లియరెన్స్ చేసి వర్క్స్ టేకప్ చెయ్యమని చెప్పడం జరిగింది. ఆరు నెలల తరువాత పనులు మొదలుపెట్టకపోతే రాయలసీమ సభ్యులం వారిని కలిశాము. గత ప్రభుత్వం రు.33 కోట్లు బడ్జెట్ కేటాయించింది, దయచేసి ఆ ప్రాజెక్టును తీసుకోండి అంటే ఆయన చెప్పారు - బాబూ నా రాజకీయ జీవితం అంత ఎయిను లేదు మీకు, ఆచరణ సాధ్యం కాని హామీలను, ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలను పనులు చెయ్యమని పట్టుపట్టవద్దు దయచేసి అని అన్నారు. అంటే వారు ఏదయినా చెప్పింది చేసే సామర్థ్యం గల వ్యక్తి. వారు మనందరికి ఆదర్శప్రాయంగా ఉంటారని ఆశిస్తూ, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ఆశిస్తున్నాము. ఖచ్చితంగా శాంతి కలుగుతుందని అనుకుంటున్నాను. ఎందుకంటే ఈ రోజు శాసనసభలో చాలామంది ఉన్నారు కాబట్టి వారి ఆత్మకు శాంతి కలుగుతుంది, వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా):- అధ్యక్షా, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారి మరణం మన రాష్ట్రానికే కాదు. యావత్ భారతదేశానికి కూడా రాజకీయ రంగంలో పరిపాలనా రంగంలో తీరని లోటు అని చెప్పడంలో ఎటువంటి సందేహము లేదు. వారి యొక్క వ్యక్తిత్వం, రాజకీయ చతురత గురించి చక్కటి మాటలు చెప్పారు. వాటితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. రాజకీయాలలో, ప్రజాస్వామ్యవ్యవస్థలలోన గత అనేక శతాబ్దాల నుంచి అనేక మంది మహానుభావులు ప్రపంచ వ్యాప్తంగా, తమ యొక్క త్యాగాల ద్వారా అపారమైన సిద్ధాంతాలను సృష్టించిన విషయం మనందరికీ తెలుసు. వాటిని అర్థం చేసుకోవడం, అనుకరించడం ఆ మేరకు మన రాష్ట్రంలో కానీ, జీవితాలలో కానీ రూపం కల్పించడం ప్రతి యొక్క వ్యక్తి కర్తవ్యం. ఆకర్తవ్య నిర్వాహణలో మర్రి చెన్నారెడ్డి గారు కృతర్తులయినారు. చాలా వరకు అనుకరణ చేశారు. సార్థకం అయినారు అని సంతోషంగా మనవి చేస్తున్నాను. వారి జీవితంలో రెండు ముఖ్య గుణాలు మనందరికి అచరణయోగ్యంగా ఉండాలని భావిస్తున్నాను. రాజకీయంగా, ప్రజాప్రతినిధిగా సమస్యలన్నీ

కూడాకూలంకూషంగా చదవడం.అర్థం చేసుకోడం,అధ్యాయనం చేయడం. వాటి లోతు పాతులు, వాటి సమస్యలు ఊహించి తగిన సమాధానాలు చెప్పి, ప్రజాస్వామ్యంలో మంత్రిగా, ముఖ్యమంత్రిగా శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా అనేక అనుభవాలు గడించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ఇవ్వవలసిన గుర్తింపు విలువ ఇవ్వడం, ప్రతిపక్ష అధికార పక్షాలకు మధ్య సమైక్యత ఉండి,సాంప్రదాయాలకు విలువ ఇవ్వడం ప్రజస్వామ్యలో ప్రత్యేకత కనుక అటువంటి మహామహుల విలువలు గుర్తుంచి, అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిన వారికి జోహార్లు అర్పించాలి. అర్థ శతాబ్ద స్నేహం మాది. 40సం॥ల స్నేహం ఉంది. 30సం॥ల చాలా దగ్గర సాన్నిహిత్యం ఉంది. ఆంధ్రప్రదేశ్ మహాసభలో అతివద, మతవాద తేడాలలో వారితో విబేధించిన సందర్భాలలో 1979 లో ఆయన మీద పెట్టిన అవిశ్వాస తీర్మానం మీద సుందరయ్యగారు, నేను, గౌతులచ్చన్న గారు వారిని ఓడించడానికి ప్రసంగించిన తరువాత తీర్మానం వీగిపోయిన తరువాత వారు మా వద్దకు వచ్చి అన్నారు-ఓడిపోయింది మీరా, నేనా అన్నారు. అటువంటి సామర్థ్యం గల పార్లమెంటేరియన్, పార్లమెంటరీ జీవితంలో, పార్లమెంటరీ వ్యవస్థలో వారు చూపిన నైపూణ్యం నిజంగా ప్రజాస్వామ్యానికే చక్కటి సమాధానం, చక్కటి విలువ. దానిని అందరం అనుసరించాలని, అనుకరించాలని కోరుతూ, మరొకసారి కీర్తిశేషులు మర్రి చెన్నారెడ్డిగారికి నివాళులు అర్పిస్తూ, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI K. VIDYADHARA RAO:-Mr. Speakern Sir, Dr. Marri Channa Reddy is a politician of rare qualities and a great Statesmen, with a political career spreading over a little more than five decades.

If, we observe his political career over these five decades we can clearly see it to be a chequered one, involved in many controversies, But his speciality and extraordinary quality to be taken note of is, inspite of all these controversies, he sucessfully held up the positions' of responsibilty that were entrusted to him till his last breath. That clearly shows his leadership qualities. His greatness was that wherever may be his position of work, he never lost contact with all sections of people of Andhra Pradesh. Generally, people consider him as a Champion who fought for the upliftment of the people living in the backward districts of Telangana Region. But it is not so, He did not represent a particular area. He was the leader of the whole State and a man dedicated to the service of this nation, Sir, many a Member had rightly recollected the effort he had put into get financial assistance under Weaker Sections Programme to the Flood Ravaged Godavari Districts, thus proving that he had the whole State or Nation in mind but not a particular region. He fought for the

socio-economic development of all the backward areas in the State but not only for the Telangana Region.

The best way to pay homage to late Dr. Channa Reddy, would be to join hands for bringing in Socio-Economic Development of the backward areas of Telangana Region. Mr. Speaker Sir, I would like to assure the House that the Hon'ble Chief Minister had already set his sight and had made it clear that he is bent upon improving the backward districts of Telangana by concentrating on early completion of the irrigation projects of telengana and this would be a fitting homage to late Dr.M.Channa Reddy. Speaker Sir, I would lilke to recollect the first association I had with Dr. Channa Reddy. It is a moment which still I cherish and

I will cherish it all my political career and all through my life. When was participating on the Governor's Address when he became Chief Minister in 1989, in my own way I was sketchholding the government about his non commitment to any policy of programme which was supposed to be printed as government policy in the Governor's Address. He heard it, observed it with all patience and with a smile on his face when he was replying he categorically stated that for the first time I am hearing Vidyadhara Rao speaking intelligently but the only problem is that I am more intelligent than him. Well, we all had a good lough. And.I think the whole House we could see, even those who are associated with him for the first time could watch with coolness with which he observes the criticism. The greatness of Dr. Channa Reddy was, sir, he was known as a detrermined politician and as rightly pointed out by Gade Venkat Reddy a man of conviction., When he had to take a decision he would take decisions without hesitations even he was struck by a thunder storom or a lightning. He didn't budge. He was know to change his decisions in second of a time, I mean a note allowed was changed to as not allowed.The bureaucrats were taken by surprise how a decision which was rejected could over night be changed as allowed. That was his conviction, sir.Ishare with all the observations of the Hon'ble Members and I whole-heartedly support the condolence motion moved by the Hon'ble Chief Minister.I pray to

God that his soul rest in peace and Iconvey my condolences to the members of the bereaved family. Thank you, sir.

SRI BASHERUDDIN BABU KHAN:- Speaker Sir, I have had the privilege of knowing Dr.Marri Channa Reddy since my childhood as he was for a long period associated with my family and particularly with my father.Dr.Channa Reddy come into politicw in his early 20's Dr.Channa Reddy held every conceivable position and any politician can hold in this country.He had a great capacity to survice and ge ever gave up the tula city to stay on in politics and to continue to be in contact with people and to serve their cause. He always stood good for his state and he came back over and over again to hold positions of power both as the Cheif Minister as well as the Governor of various state and of course in central government.Dr.Channa Reddy wanted to hold centre stage in politics. He would gather people around him and they were always loyal to him, whom he trusted and wated loyalty. He commanded and demanded loyalty from his followers. I remember one instance when I was Miniater in the year 1989 and Dr. Channa Reddy has taken once aggain the reigns of the state as the President of the Congress Party. Art an official function in Bodhan, my constituency where we shared the stage and in my speech I said some thing in favour of the government and of course a word or two about in favour of our the then Chief Minister, N.T. Rama Rao. After the meeting was over he said it is alright, you are a Minister, you are in Telugu Desam party but you did not have to be more loyal than the king.So that was the association which I and My family had with Dr.Channa Reddy even much before my coming into politics. He thought I could not go away from him that I had also to be saying and sharing that loyalty and continue to share that loyalty. Sir,I am very unfortunate to have not met Dr. Channa Reddy for the last time during the wedding of his grand son because I somehow missed that invitation,.Dr. Channa Reddy was one of those who took very special care during the congress regime to bring special succour to the minority communities.I remember, sir, as Chief Minister in his second tenure he sanctioned one engineering college to the Mufakhamjah Society and insisted that the society starts the col-

lege in the same academic year although they had no infrastructure and there is no way they could start the engineering college. He said I will go all the way to support you, go ahead and do it. At that time they did not have the building. The present building which the college occupies was held by the public sector undertaking of central government. Almost over night he saw to it that the building was vacated and handed over to the college which today it held in its own name.

Certainly, a mention was made about the SETWIN. SETWIN is an organisation that was given by Channa Reddy to the people of the old city and a tremendous benefit that it has accrued to the people of old city. Even today hundreds of them are being trained in SETWIN and going to Gulf for their livelihood.

In the Telangana movement, although Dr. Channa Reddy may not have achieved his ultimate objective in creating a state of separate telangana but the awareness he generated in the people of telangana which otherwise known to be, you know, Hyderabadis and they did not get alike to the situation as what was happening around to them.This movement of Telangana brought so much of awareness and today many leaders have emerged fromthis movement and are holding many important positions. This contribution of Dr. Channa Reddy also is very important to all of us.

Again, the world bank aid has come to East Godavari and other districts in the year 1989. At that time at the behest of our the then Chief Minister I had the opportunity of over flying the area which was flooded with the then President of India. I had also seen how a sheet of water remained in the large track of area which was not being drained. And when Channa Reddy came to power he was in Newyork for his operation to kidney transplant. There he negotiated with the officials of the world bank for their assistance and he was able to bring such relief for which I think the people of those areas will be remembering him for a long time.

As an administrator of par excellence, it was said that when Dr. Channa Reddy pronounce some thing in a public meeting; I want this to be done, I have taken a decision he expected his officials to issue G.O. And there was nothing that can turn around and say whether rules are

permitted or not permitted. It was his way; what I decided must be done because that is the best thing in the interest of the people.

Sir, I would like to join the House in supporting or the resolution moved by the Hon'ble Chief Minister and also convey my condolences to the members of the bereaved family. Thank you.

Mr. Speaker :- Damodhar Reddy, conclude it by one minute.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి) :- అధ్యక్షా, ఇప్పటికే మమ్ముల‌ను వెనుక బెంచీలకు పంపించారు. అందులోనూ ఒక్క నిముషం అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :- శ్రీ రిజల్యూషన్స్ ఆర్ దేర్. అందరికీ అవకాశం ఇవ్వాలి కదా?

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- అధ్యక్షా, కీర్తిశేషులు చెన్నారెడ్డి గారిని గురించి చెప్పాలంటే ఒక గంట కాదు రోజుల తరబడి, సంవత్సరాల తరబడి చెప్పవచ్చు. చెన్నారెడ్డి గారు ఒక వ్యక్తి కాదు. ఒక మహా శక్తి. చెన్నారెడ్డి గారంటే ధైర్యం. చెన్నారెడ్డి గారంటే పట్టుదల. చెన్నారెడ్డి గారి పేరు వింటే తెలంగాణా గొంతు వినబడుతుంది. ఆంధ్ర రాష్ట్రం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ రోజు పెద్ద మనుషుల ఒప్పందం కాని సిక్సు పాయింట్ ఫార్ములా కాని - ఈ రోజు సిక్సు పాయింట్ ఫార్ములా వయొలేట్ చేస్తున్న సందర్భాన ఈ రోజు తెలంగాణాలో ఉన్న ప్రజలు మర్రి చెన్నారెడ్డి గారి స్ఫూర్తితో మళ్లీ తెలంగాణా ఉద్యమంతో అందరూ చెబుతున్నారు - అయ్యా మాకు అన్యాయం జరుగుతోందని. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణా ప్రజల హక్కులు కాపాడాలంటే, చెన్నారెడ్డి గారి ఆశయం సిద్ధించాలంటే ప్రత్యేక తెలంగాణా యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- ఏమిటి సార్ ఇది?

(అంతరాయం)

మ1-10.శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి:-చెన్నారెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరేవరకు ప్రత్యేక -తెలంగాణా కోసం కానీ, తెలంగాణా హక్కుల పరిరక్షణ కొరకు పోరాడేంతవరకు మేము సిద్ధంగా వున్నామని ఈ సందర్భంగా మనవిచేస్తూ, నాకు అవకాశం ఇప్పించినందు ధన్యవాదాలు తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని అదే విధంగా వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

జై తెలంగాణా.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారు గొప్ప పరిపాలనా దక్షుడు, రాజకీయ వేత్త అనే మాట ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.

వారికి వున్న దూరదృష్టి కూడా చాలా అమోఘమైనది. 1990వ సంవత్సరంలో తుఫాను వచ్చినప్పుడు వారికి వున్న దూరదృష్టి ఫలితంగానే ఆనాడు వున్న చీఫ్ సెక్రటరిగారితో, తీర ప్రాంతంలో వున్న ప్రజలను అరెస్ట్ చేసి అయినాసరే వారిని సురక్షిత ప్రాంతానికి తరలించాలని చెప్పడం జరిగినందువలనే ఆనాడు ప్రాణ నష్టం లేకుండా చేయడం జరిగింది. వారి క్యాబినెట్‌లో నేను మంత్రిగా వారితో సన్నిహితంగా వున్న విషయం తెలియనిది కాదు. ఇంత నష్టం జరిగింది, ఏరకంగా దానిని పూడుస్తారని ఆ సందర్భంగా మేము వారిని అడిగితే, మీరే చూడండి, నేను చేయిస్తాను. పూర్తిగా ఆస్తి నష్టాన్ని మాత్రం పూరించలేము కానీ, కొంతలో కొంత అయినా నివారించడానికి ప్రయత్నం చేస్తాను అని, వారు ఆరోగ్యరీత్యా అమెరికాకు వెళ్లినప్పుడు అక్కడున్న ప్రపంచ బ్యాంక్ అధికారులతో మాట్లాడి డబ్బు తీసుకురావడం జరిగింది. ఆనాడు వారు చేపట్టిన వర్క్స్ ఫలితంగానే ప్రతి ఎకరాకు 5 బస్తాలు అదనంగా ధాన్యం పండుతున్న విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతేకాకుండా వారు తన సహచరులను అధికారుల ఎదుట ఏనాడు వెన్ను చూపు చూడలేదు. అంతేకాదు వారు నిజమైన ప్రజాస్వామ్యవాది. ఈ సందర్భంగా నేను ఒకటి మనవి చేస్తున్నాను. మామూలుగా ముఖ్యమంత్రిగారు చెప్పినదానికి మంత్రులు తాన తందాన అనడం ఆనవాయితీగా వస్తున్నది. కానీ వీరి విషయంలో అలా కాదు. ఏదయినా పాలసీ మ్యాటరే కాదు, ముఖ్యమైన ఫైల్స్ వుంటే తన సహచరులతో సంప్రదించి, సంబంధిత మంత్రులను కూర్చోబెట్టుకొని మాట్లాడించి, వారి అభిప్రాయాలను తెలుసుకొని నిర్ణయం తీసుకొనే వారే తప్ప. వారి అభిప్రాయాలను ఇతరులపై రుద్దే అలవాటు వారికి లేదు. అలాగే నక్సలైట్స్ విషయంలో వారు దానిని రాజకీయంగా, ఎకనామిక్‌గా తీసుకున్నారే తప్ప లా అండ్ ఆర్డర్ విషయంగా తీసుకోలేదు. అందువలన ఆనాడు వారు రీమోట్ డెవలప్‌మెంట్ ఏరియా అని ప్రత్యేకంగా పేరు పెట్టి, వంద కోట్ల రూపాయలు ఆ ప్రాంతాలకు అలాట్ చేసి కమ్యూనికేషన్ సిస్టంను మెరుగుపరిచారు. వారు అపొజిషన్ వారిని కూడా ఎంతో గౌరవించేవారు. ఈనాడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు అపోజిషన్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టినట్లుగా ప్రతి మారు పెట్టకపోయినా అపోజిషన్ వారు చెప్పిన వాటిలో 80 శాతం ఆయన ఒప్పుకొనే వారు తప్ప నో అనే అలవాటు లేదు. ఇవాళ ప్రత్యేక తెలంగాణా అనే నినాదం వినబడుతున్నది. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని లీడ్ చేశారు. మరి ఇవాళ వున్న పరిస్థితి ఏమిటని నేను వారితో సన్నిహితంగా వున్న వ్యక్తిగా అడిగితే వారు చెప్పిన మాట ఏమిటంటే ఆనాడు వున్న పరిస్థితులలో ప్రత్యేక తెలంగాణా కావాలన్న మాట వాస్తవమే కానీ, ఇవాళ అసలు తెలంగాణా వారు ఎంతమంది వచ్చి చేరారో తెలియదు. ఇవాళ మీ బిడ్డలు అందరు తెలంగాణా వాసులు అయ్యారు. అందుచేత ఇవాళ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని అడగడం ఎంత మాత్రం సమంజసం కాదు కానీ కొంత ఈ ప్రాంతానికి అన్యాయం జరిగింది కాబట్టి ఎకనమిక్‌గా డెవలప్ చేయవలసిన అవసరం వున్నది. ఆ అన్యాయాలను సరిచేస్తే సరిపోతుందనే మాట చెప్పారు. ఇవాళ ప్రత్యేక తెలంగాణా అనే నినాదములు ఇచ్చి, వారి పేరు కూడా వాడుకొనే ప్రమాదం వున్నదని సభ దృష్టికి తీసుకువస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ సర్వేశ్వరుడిని కోరుకుంటూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:- అధ్యక్షా, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఆ రోజు మర్రి

చెన్నారెడ్డి గారు తెలంగాణా పోరాట సమితిని స్థాపించి ఉద్యమం చేసేటప్పుడు ఒక విద్యార్థిగా పాల్గొనే అవకాశం నాకు లభించింది. ఆయన అనుకున్నది సాధించే శక్తి కలిగిన వారు. మొట్టమొదట రాజమండ్రిలో పి.డి. క్రింద అరెస్ట్ చేసినప్పుడు, వారితో అందరం వున్నప్పుడు అక్కడ వసతులు సరిగ్గా లేకపోతే, ఒక కమాండింగ్‌గా ఖైదీల కోసం, అదే విధంగా ప్రతి జిల్లాలోని స్కూళ్లు, కాలేజి విద్యార్థులు జైళ్లలో వున్నప్పుడు, ఉద్యమకారులు తన వెంట వున్నట్లే ఆయన మెలిగేవారు. ముఖ్యంగా ఆ రోజు ఆయన కృషి ఫలితంగానే ఆరు సూత్రాల పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ నిలబడిందని మేము భావిస్తున్నాము.ఆ రోజు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రజలను దృష్టిలో వుంచుకొని ఆరు సూత్రాల పథకం ద్వారా ఉద్యమాలని తొలగించడం జరిగింది. వారు జీవించి వున్నంతకాలం వారి సపోర్టర్స్‌ను ఏదో విధంగా పైకి తీసుకురావాలనే మనస్తత్వం కలిగి వున్నారు. నిర్మొహమాటంగా వారి సపోర్టర్స్‌కు ధైర్యాన్ని ఇచ్చే గుణం కలిగిన గొప్ప నాయకుడిని కోల్పోవడం మనందరికి ఎంతో లోటయినది. అలాంటి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- తమిళనాడు రాష్ట్ర గవర్నర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,పాలనాదక్షుడు, రాజకీయచతురుడు, మేధావి, అరుదైన రాజనీతిజ్ఞుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

**1919** జనవరి **13**వ తేదీన రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ తాలూకాలోని సిర్పూరు గ్రామంలో జన్మించిన శ్రీ మర్రి చెన్నారెడ్డి **1941** ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.బి.బి.యస్.పట్టాను పొందారు. విద్యార్థి దశలోనే ఆయన రాజకీయల పట్ల ఆకర్షితులయ్యారు. నిజాం కర్కశ, ఫ్యూడల్ పాలనా కబంధ హస్తాల నుండి హైదరాబాద్ రాష్ట్రాన్ని విముక్తి చేయడంలోను, భారత దేశంలో విలీనం చేయడంలోను శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు ప్రముఖ పాత్ర వహించారు. ఆ విధక్త హైదరాబాద్ రాష్ట్ర శాసన సభకు **1952**లో జరిగిన ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన శ్రీ మర్రి చెన్నారెడ్డిగారు **1956** వరకు వ్యవసాయం, ఆహారం, ప్రణాళికా, పునరావాస శాఖల మంత్రిగా పని చేశారు.**1957-62** కాలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ్యునిగా, ప్రణాళికా,పంచాయతీ రాజ్ ఆర్థిక, పరిశ్రమల శాఖల మంత్రిగా వివిధ బాధ్యతలను సమర్థవంతముగా నిర్వహించారు. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వంలో ఉక్కు గనుల శాఖా మంత్రిగా పని చేసి, సరళీకృత విధానాలకు ఆ నాడే శ్రీకారం చుట్టారు. సమస్యలకు, సవాళ్లకు వెన్ను చూపని పోరాట యోధుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించినప్పటికి, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలను రెండు దఫాలు నిర్వహించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు ప్రాంతీయ విభేదాలను విస్మరించి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి విశేషమైన కృషి చేసి అఖిలాంధ్ర ప్రజావళి మన్ననలను పొందారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా సమర్థవంతమైన పాలనను రాష్ట్ర ప్రజలకు అందించిన మహానాయకుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఇంటికో దీపం - ఊరికో బస్సు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన తరగతుల వారికి **25** శాతం రిజర్వేషన్ సదుపాయం, మారుమూల ప్రాంతాల అభివృద్ధి పథకం వంటి

సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజాభ్యుదయానికి పాటుపడిన పురోగామి నాయకుడు శ్రీ మర్రి చెన్నారెడ్డి. తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషలలో అనర్గళంగా ఉపన్యసించ గలిగిన డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రతిభాపాటవాలు కలిగిన మంచి రచయిత కూడా. నాలుగు ప్రధాన రాష్ట్రాలకు గవర్నర్‌గా ఆయన చిరస్మరణీయమైన సేవలు అందించారు. ఎంతటి ఉన్నత పదవిలో ఉన్నా జన శ్రేయస్సును మరువని ప్రజా నాయకుడు శ్రీ మర్రి చెన్నారెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.సభ రెండు నిమిషములు మౌనం పాటించిది.

మ. 1.20 (2) శాసన సభ్యులు శ్రీ యర్ర కృష్ణ మూర్తిగారి పట్ల సంతాపము.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి :- అధ్యక్షా, పదవ శాసన సభ సభ్యులు శ్రీ యర్రా కృష్ణమూర్తి గారి మృతి పట్ల ఈ సభ తన తీవ్ర సానుభూతిని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభుతిని వ్యక్తం చేస్తున్నది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, కృష్ణమూర్తిగారు తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులుగా 1989 లో ఎన్నికయ్యారు. ఎన్నికయిన నాటి నుండి ఆయన చనిపోయేవరకు శాసనసభ్యులుగా వున్నారు. ఆయన అక్టోబర్ 12,1996 నాడు చనిపోవడం జరిగింది. ఆయన ఎన్నికల్లో బాగా పని చేశారు. ఎన్నికలకు మునుపే ఆయన ఆరోగ్యం బాగా లేనప్పటికి లెక్క చేయకుండా తిరిగారు. ఎన్నికల తరువాత ఆయనకు హార్ట్ ఎటాక్ రావడం జరిగింది. ఆయన శ్రీకాకుళంలో వారి బంధుల ఇంట్లో వున్నందున, వారు ఆయనను హాస్పిటల్‌కు కూడా తీసుకువెళ్లడం జరిగింది. అయినప్పటికి ప్రయోజనం కలుగలేదు. ఆ విధంగా హార్ట్ ఎటాక్ తో వారు చనిపోవడం జరిగింది. కృష్ణమూర్తి గారిని గురించి సభలో చాలామందికి బాగా తెలుసు. వారు మితబాషి, మంచి స్నేహితుడు. అంతే కాకుండా చాలా సిన్సియర్‌గా నియోజక వర్గం యొక్క పనుల కోసం పరితపించే వ్యక్తి అనే విషయం తెలియజేసుకుంటున్నాను.

ఆయన రాజకీయాల్లో చాలా క్రింది స్థాయి నుండి పై స్థాయికి వచ్చారు. 1971 నుండి 1981 వరకు ఆయన గ్రామ సర్పంచ్‌గా వున్నారు.1981 నుండి 86 వరకు సమితి ప్రెసిడెంట్‌గాను,1987 నుండి 89 వరకు మండలాధ్యక్షునిగాను వున్నారు. ఆ విధంగా అన్ని రంగాల్లో పని చేస్తూ క్రమేపి శాసనసభ్యుడు కావడం జరిగింది. మేముఅపోజిషన్‌లో ఉన్నపుడు కలిసి పనిచేసే వారము. ఎప్పుడు ఏకార్యక్రమం అప్పడైనా సిన్సియర్ గా పనిచేసే కార్యకర్త అనే విషయం మీకు తెలియజేసుకుంటున్నాను.అంతే కాకుండా వారు ఎవరితో గలాటా పడకుండా అజాత శత్రువుగా వ్యవహరించారు.అలాంటి వ్యక్తి లేకుండా పోవడము మా పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటు అనే విషయం మీకు తెలియజేసుకుంటున్నాను. వారు తమ నియోజకవర్గంలోని ఎన్నో సమస్యలను పరిష్కారం చేశారు. ఆయన ఎప్పుడు కలిసినా చిన్న చిన్న పనుల కోసం కాకుండా, నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల కోసం కలిసే వారు. అలాంటి వ్యక్తి మన మధ్యలోలేకుండా పోవడం చాలా విచారించదగ్గ విషయం. నేను ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ మీ నుండి సెలవు

తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, యర్రా కృష్ణమూర్తి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని సమర్థిస్తున్నాను.

ముఖ్యంగా యర్రా కృష్ణమూర్తిగారు మొన్న జరిగిన పాతపట్నం ఉప ఎన్నికల్లో బాగా పనిచేసే,శుక్రవారం నాడు ఆయన బంధువైన యం.డి. స్వామి ఇంట్లో ఉండి శనివారము నాడు తన గ్రామానికి వెళ్లాలనే ఆలోచనలో ఉన్నారు. శుక్రవారం నాడు ఆయనకు గుండె నొప్పి వచ్చినప్పుడు ఒక ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌కు ఆయనను తీసుకువెళ్లడం జరిగింది. వారు 1989 నుండి శాసనసభ్యులుగా వున్నారు. వారు తెలుగుదేశం పార్టీకి చెందినవారైనప్పటికి మిగతా పార్టీల వారితో కూడా సత్సంబంధాలు పెట్టుకొని కలిసిమెలిసి ఉండేవారు. వారు 1971 లో మొట్టమొదటిసారిగా సర్పంచ్‌గా ఎన్నుకోబడ్డారు. 1981లో వారు సమితి ఎలక్షన్స్‌లో పోటీచేసి గెలిపించారు. వారు 1986 వరకు సమితి అధ్యక్షులుగా 1987 లో జరిగిన మండలో ఎలక్షన్స్‌లో వారు మండలాధ్యక్షునిగా ఎన్నుకోబడి 89 వరకు మండలాధ్యక్షునిగా వున్నారు. 1989లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటిచేసి శాననసభ్యునిగా ఏన్నుకోబడినారు.1994 లో కూడా వారు తిరిగి శాసనభ్యులైనారు. యర్రా కృష్ణమూర్తి ఆకస్మిక మృతి వల్ల తెలుగుదేశం పార్టీకే కాదు, మనందరికి తీవ్ర లోటు జరిగిన సంగాతి మీ దృష్టికి తెస్తున్నాను. వారి మృతిపట్ల నా సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి మా పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యర్రా కృష్ణముర్తి గారి మృతిపట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కమ్యూనిస్టు పార్టీ తరుపున ఆతీర్మానాన్ని బలపరుస్తూన్నాను.

శ్రీ కృష్ణమూర్తిగారు నిరాడంబర జీవతం గడిపారు. వారు మితభాషి, నీజాయితీగా పని చేసిన వ్యక్తి. వారు అనేక మన్ననలు పొందిన వ్యక్తి. వారు సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంటుగా, మందలాధ్యక్షులుగా కూడా వున్నారు. వారు రాజకీయంగా అనుభవం వున్న వ్యక్తి. అకస్మాత్తుగా, ఎన్నికలు ముగియగానే మరణించడంవల్ల మనందరికి తీవ్రమైన నష్టం కలిగింది. వారి మరణం పట్ల తీవ్రమైన సానుభూతిని కమ్యూనిస్టు పార్టీ తరఫున తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియుస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి.రామయ్య:- అధ్యక్షా, కృష్ణమూర్తిగారిని 1989 నుండి నేను బాగా ఏరుగుదును. వారు మితభాషి, చాలా నిరాడంబరంగా వుండేవారు. ఆయన ప్రజల్లో మంచి ఆదరణ వున్న శాసనసభ్యునిదా నాకు తెలుసు. ఒకసారి దుర్భిక్షం తీవ్రంగావుంది. మరొక సందర్భంలో అతి వృష్టివల్ల చెరువులు తెగి పొలాలు మునిగి పోయాయియ ఆ రెండు సందర్భాల్లో అక్కడి రైతుల బాధలు తెలుసుకోవడం కోసం నేను పర్యటించాము. అక్కడి

ప్రజల ఇక్కట్లు తెలుసుకున్నాను. అప్పుడు ఆయన, నేను కలిసి అనేక గ్రామాలు పర్యటించాము. అక్కడి రైతాంగం, పేద ప్రజలు ఆయన పట్ల చాలా ఆదరాభిమానాలతో వుండడం నేను గమనించాను. ఆయనపట్ల చాలా ప్రేమతో వ్యవహరించారు. ఆయనపట్ల వారు వాశ్వాసం చూపారు. అటువంటి నాయకుడు ఆయన. ఆయన యింగా కళ్ల ఎదుట కలుతున్నట్లుగానే వున్నారు. ఆయన చనిపోయినట్లు అనిపించడం లేదు. అటువంటి మిత్రుడిని నేను కోల్పోయినందుకు బాధగా వుంది. వారి మృతిపట్ల నాసంతాపం వ్యక్తం చేస్తూ, మా పార్టీతరఫున సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI P. ASHOKGAJAPATHI RAJU :- With the sudden demise of Sri Yarra Krishna Murthy,we have lost a good friend. He is only 56 years old. Nobody expects that death visits him at a fairly young age. He comes from our distric.Though he was a Member ins this august House only from 1989 onwards, we have known him for decades. He was very much interested in people 's problems. He was a thorough democrat. He worked as Sarpanch, Samithi President, Mandal President and then as Legislator. He took keen interst in Janjavathi project - a medium irrigation project - which is still to take - off in our State.Anybody who passes away cannot be replaced totally. There is no replacement for human life, but his good work has to continue and we will continue that work.I support the condolence resolution whole- heartedly which was moved by the Leader of the House. Thank you.

శ్రీ ఎస్.వి. చినఅప్పల నాయుడు (బొబ్బిలి):- అధ్యక్షా, యర్రా కృష్ణమూర్తి గారి మరణం పట్ల సంతాపం తెలుయజేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

యర్రా కృష్ణమూర్తిగారు విజయనగర జిల్లా పార్వతీపురం మండలంలోని కిష్టపల్లి గ్రామంలో జన్మించారు. 1964 లో ఆయన సర్పంచ్‌గా ఎన్నికయి, తరువాత సమితి అధ్యక్షులుగా మంచి పేరు సంపాదంచారు. సమితి అధ్యక్షుడుగా చేస్తున్నప్పటి నుండి ఆయన నాకు మంచి మిత్రులు. అటువంటి మిత్రునికి కోల్పోయినందుకు ఏంతో విచారిస్తున్నాను. ఎన్నికలయ్యేవరకు రాజకీయంగా ఏవరితోనైనా విభేదాలున్నప్పటికీ, ఎన్నికలయిన తరువాత యావన్మందీప్రజానీకం యొక్క సమస్యల గురించి ఆయన పాటుపడేవారు. అనేక ప్రజా సమస్యల పట్ల ఆయనవెంటనే స్పందిస్తూ, పేద ప్రజలకు సాయం చేసిన వ్యక్తి.వారు అనేక సందర్భాల్లో మమ్మల్ని అందరినీ ముఖ్యమంత్రివద్దకు తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన సంగతి మా జిల్లా శాసనసభ్యులకు అందరికీ తెలుసు. ఆయన ఆత్మకు శాంతి చేకూరే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు జంఝావతి విషయం పరిష్కారం చేసినట్లయితే, ఈ ఉమ్మడి రాష్ట్రసమస్య తీర్చినట్లయితే వారికి ఈ శాసనసభ నిజమైన శాంతి చేకూర్చినట్లు అవుతుందని భావిస్తూ వారి ఆత్మకు వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి

తెలియచేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. జయప్రకాశ్ (తెర్లం):- అధ్యక్షా, ఈరోజు యర్రా కృష్ణామూర్తిగారి మరణం పట్ల సంతాపం తెలియచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

అధ్యక్షా, మిత్రులు చినఅప్పలనాయుడుగారు చెప్పినట్లు, కృష్ణమూర్తిగారి తాలూకు రాజకీయ జీవితాన్ని పార్వతీపురం మండలం కిష్టపల్లి గ్రామ సర్పంచ్‌గా మొదలుపెట్టారు. 1964 నుండి సరప్పంచ్‌గా మూడు పర్యాయాలు ఏన్నికయి, తరువాత సమితి అధ్యక్షులుగా, 1987 లో మండలాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1989,1994 సం॥లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి, రెండు సార్లు శాసనసభ సభ్యుడిగా ఏన్నికయ్యారు. శ్రీకాకుళంలో ఆయన వారి తోడల్లుడి ఇంటిలో మరణించడం జరిగింది. గతి కొన్ని సం॥లుగా షుగర్ వ్యాధి తప్పిస్తే, ఆయనకు ఎప్పుడు హార్ట్ ప్రాబ్లమ్ రాలేదు. మొదటిసారిగా వచ్చిన స్ట్రోక్‌కే ఆయన మరణించడం జరిగింది. నేను ఆయనతో చాలా సన్నిహితంగా ఉండేవాడిని. ఆతను చనిపోయే రెండు రోజుల ముందు కూడ వారితో ఉండడం జరిగింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి- ఆయన చనిపోయిన తరువాత కీష్టపల్లి గ్రామానికి వెళ్లితే, పార్వతీపురం నుండి కిష్టపల్లి వరకూ వున్న రెండు కిలో మీటర్లు వరకు ప్రజలు బారులు తీరి నిలబడి ఉన్నారు. చిన్నఅప్పలనాయుడుగారు చెప్పినట్లు, జంఝావతి విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి, ప్రత్యేక శ్రద్ధ కనబరచి, ప్రాజెక్టు క్లియర్ చేసినట్లయితే ఆయన ఆత్మకు శాంతి చేకూర్చినవారవవుతామని మనవి చేసుకుంటున్నాను. కృష్ణమూర్తి మరణించినపుడు, ఆయన్నికడసారి దర్శించుకొనేందుకు వచ్చిన ప్రజల్ని చూచి, ముఖ్యమంత్రిగారు కూడా కృష్ణమూర్తికి ప్రజలతో ఇంత సాన్నిహిత్యం ఉందా అని ఆశ్చర్యపోయారు. కృష్ణమూర్తి అనేక కార్యక్రమాలు చేశారు. కొన్ని పెండిగ్‌లో ఉండిపోయాయి. మాకు ఎం.యల్.ఎ. ఇపుడు లేడు కాబట్టి కృష్ణమూర్తి వదిలి వేసిన కార్యక్రమాల పట్ల శ్రద్ధ చూపాలని ప్రజలు ముఖ్యమంత్రిని కోరితే, మీకేమి పరవాలేదు. కృష్ణమూర్తి లేని లోటు నేను తీరుస్తాను, ఆయన మిగిల్చిపోయిన కార్యక్రమాల్ని పూర్తిచేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పడంతో ప్రజానీకం ఆనందించారు. దానికనుగుణంగా ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని, మిగిలిపోయిన కార్యక్రమాల్ని తొందరగా పూర్తి చేయాలని కోరుకొంటున్నాను. నేను ఒక మంచి మిత్రుడిని కోల్పోయాను. నేను ఇప్పుడు ఒంటరిగా మిగిలిపోయాను. ఆయన మృతికి సంతాపం తెలియచేసుకొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు నా తాలూకు ప్రగాఢ సానుభూతి తెలియచేసుకొంటూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, యర్రా కృష్ణమూర్తిగారు రెండు తడవలు శాసనసభ సభ్యుడిగా ఎన్నికయిన సంగతి అందరికీ తెలుసు. వారు మితభాషి. పైగా అజాత శత్రువు. ఎవరిని కూడా ఏనాడు ద్వేషంతో గాని, కోపంతో గాని, మాట్లాడినట్లుగా ఈ రెండు తడవుల్లో జరిగినట్లు మేము ఎప్పుడూ చూడలేదు. ఆయన రైతు కుటుంబం నుంచి వచ్చి,

పంచాయతి బోర్డు అధ్యక్షుడిగా,సమితి అధ్యక్షుడుగా మండలాధ్యక్షుడుగా, శాసనసభ సభ్యుడిగా ఎన్నికకాబడి, ప్రజలలో మంచి ప్రతిష్ఠను, పలుకుబడిని సంపాదించుకొన్నాడు. నాకు తెలిసినంతవరకు ఎప్పుడు కూడ ఆయన చిరునవ్వుతో ఉండేవారు. మేము ఎప్పుడైనా సరదాగా హాస్యం ఆడినా కూడ, తన పెదవుల్ని దాచి నవ్వు రప్పించేవాడు కాదు. వారు లేని లోటు ఈ రోజు వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు తీరని లోటు. వారు శ్రీకాకుళంలో చనిపోయినప్పుడు మొట్టమొదటిసారిగా మెసేజ్ రావడం, నేను అక్కడకు వెళ్లి కడసారిగా సందర్శించుకోవడం జరిగింది. వారు ఎప్పుడు ఒక ఎగ్జాంపుల్ చెప్పేవారు. శ్రీకాకుళం జిల్లాకు వంశధార ప్రాజెక్టు సమస్య ఎటువంటిదో, అటువంటిదే విజయనగరం జిల్లాకు జంఝావతి ప్రాజెక్టు సమస్యగా ఉందని అనేవారు. ఈ రెండు ప్రాజెక్టులు క్లియర్ అయితేనే తప్ప వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు అభివృద్ధి చెందవు అని కూడ చెప్పేవారు. అట్లాగే పార్వతీపురం మున్సిపాల్టీ కావడం వల్ల, తరచుగా పార్వతీపురం మున్సిపాల్టికి సంబంధించిన విషయాల గురించి చెప్పేందుకు నాదగ్గరకు వస్తుండేవారు. పార్వతీపురం డ్రింకింగ్ వాటర్‌కోసం వారు లాస్ట్‌టైమ్ మొన్న బడ్జెట్ సెషన్స్ టైమ్‌లో వచ్చి రిప్రజంటేషన్ ఇచ్చారు. దాన్ని ఇన్వెస్టిగేట్ చేసి రిపోర్టు సబ్‌మిట్ చేయమని చెప్పి అధికారులకు చెప్పాను. ఆ రిపోర్టు రాగానే వారి ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా దాన్ని క్లియర్ చేస్తానని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ, వారి మరణంపట్ల నా ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా ఆమోదిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మ.1.40 శ్రీమతి పి. అరుణ (గజపతినగరం):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, కృష్ణమూర్తిగారి మరణానికి నా సానుభూతి తెలియజేసుకుంటున్నాను. మొట్టమొదటిసారిగా నేను వారిని 1987లో మండల ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు వారు కూడా మండల ప్రెసిడెంట్‌గా వుండి కలవడం జరిగింది. ఇద్దరం కూడా తర్వాత శాసనసభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. అలుపెరుగని నాయకుడుగా పార్వతీపురం నియోజకవర్గం ప్రజల మనస్సులో వారు నిలిచిపోయారు. జంఝావతి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలోనే కాదు, పార్టీ మీటింగ్‌లలో, జనరల్ బాడీ మీటింగులలో, జిల్లా సమీక్షా సమావేశాల్లో ప్రస్తావిస్తూ దాన్ని పూర్తిచేయాలని ఉద్యమించిన వ్యక్తి. ఆయన అజాత శత్రువు. ఆయన ప్రతి వ్యక్తిని మనస్ఫూర్తిగా పలకరించి మాట్లాడేవారు. ఆయన లేని లోటు జిల్లాకు తీరనిది. ఆయన ఆశయమైన జంఝావతి ప్రాజెక్టును పూర్తిచేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ, ఈ అవకాశాన్ని యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ యర్రా కృష్ణమూర్తిగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ కృష్ణమూర్తిగారు 1989 మరియు 1994వ సంవత్సరంలో పార్వతీపురం నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. వీరు 1971-81 సం.లాలో పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామ సర్పంచ్‌గా 1981-86 సం.లలో సమితి

ప్రెసిడెంట్‌గా, 1987 నుంచి 1989 వరకు మండలాధ్యక్షుడిగా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో పాటుపడ్డారు. నిష్కళంక రాజకీయ నాయకుడుగా, నిస్వార్థ సంఘసేవకుడిగా పేరు పొందారు.

శ్రీ కృష్ణమూర్తిగారు 1996 అక్టోబర్ 12వ తేదీన గుండెపోటుతో మరణించారు. వీరి వయస్సు 58 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించుదాం.

(సభ్యులందరు లేచి రెండు నిమిషాలు మౌనం పాటించారు)

(3) రాష్ట్రంలో సంభవించిన తుఫాను ఉపద్రవంవల్ల జరిగిన ప్రాణనష్టం, ఆస్తినష్టం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎదురైన బాధాకర సంఘటనపట్ల సంతాపం.

Mr. Speaker:-This House places on record its profound sorrow over the loss of life, property and misery of the people of Andhra Pradesh due to cyclone in the State and expresses its sympathy to the members of the bereaved families. Let us observe two minutes silence.

(The Hon'ble Members observed two minutes silence by standing in their places)

Mr. Speaker:- The House is adjourned to meet again at 8-30 AM on Tuesday, the 10th December, 1996.

(The House adjourned at 1-48 P.M. on 9-12-1996 to meet again at 8.30 AM on Tuesday, the 10th December '96.)

"Published under Rule 310 ofthe Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Government Regional Press, VIJAYAWADA".